# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ శుక్రవారం, 15 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 16 పేజీలు 08 వెల : 6/-


## ఓట్ల చోరీపై ఇక ప్రత్యక్ష యుద్ధం

### కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ:** దేశంలో ఓట్ల చోరీపై తమ ఆందోళన అనేది కేవలం రాజకీయ అంశం కాదని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తే ల్చిచెప్పారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, 'ఒక్కరికి ఒక ఓటు'అనే విధానాన్ని కాపాడుకొనేందుకు జరుగుతున్న నిర్ణయాత్మక పోరాటం అని స్పష్టంచేశారు. 'ఓటర్ అధికార్ యాత్ర' ద్వారా ఓట్ల చోరీపై బిహార్ గడ్డపైనుంచే ప్రత్యక్ష యుద్ధం ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. ఈ మేరకు రాహుల్ గురువారం 'ఎక్స్'లో పోస్టుగ్జేశారు. దేశవ్యాప్తంగా స్వేచ్ఛమైన, స్పష్టమైన ఓటర్ల జాబితా కోసం తమ పార్టీ పోరాడుతోందని ఉద్ఘాటించారు. ఈ నెల 17వ తేదీ నుంచి ఓటర్ అధికార్ యాత్ర ప్రారంభమవుతుందని, యువత, కార్మికులు, రైతులు సహా అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఇది క ప్రజా ఉద్యమం అని పేర్కొన్నారు. ఓట్ల దొంగల ను ఎన్నికల్లో ఓడించాలని విజ్ఞప్తి చేశారు. ఓట్ల చోరు లు ఓడిపోతేనే ప్రజలకు, రాజ్యాంగానికి విజయం లభిస్తుందన్నారు. ఓటర్ అధికార్ యాత్రకు సంబంధించిన ఓ వీడియోను రాహుల్ గాంధీ సోషల్ మీడియాను షేర్ చేశారు.



## బలంగా దేశ ఆర్థిక వ్యవస్థ

### ద్రవ్యోల్బణం తగ్గుముఖం.. ఎగుమతుల్లో పెరుగుదల

### 'ఆపరేషన్ సిందూర్'తో గుణపాఠం : రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ:** స్వావలంబన దేశంగా అవత రించే దిశగా భారత్ దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ద్రవ్యో ల్బణం తగ్గు ముఖం పట్టిందని, ఎగుమతులు పెరిగాయని,అన్ని కీలక సూచీలు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చూపిస్తున్నాయని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించు కుని రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ఈమేరకు ప్రసంగించారు. పహల్గాం లో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడిని అమానుషమైన, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో 'ఆపరేషన్ సిందూర్ ' ఒక ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. ”పహల్గాం ఉగ్రదాడిని దేశమంతా ముక్తకంఠంతో ఖండించింది. మనల్ని విభజించాలనుకునే వారికి దీటైన జవాబు ఇచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రమూకలకు గుణపాఠం నేర్పింది. దేశాన్ని కాపాడే విషయంలో మన సాయుధ బలగాలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ ఆపరేషన్ చాటింది. సుపరిపాలన, అవినీతిని సహించని విధానాలతో భవిష్యత్తు దిశగా దేశం పయనిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో.. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కాశ్మీర్ లోయలో రైలు మార్గంతో స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగుపడతాయి” అని రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు.

## మరో 24 గంటలు అప్రమత్తం

- వరద సహాయక చర్యలకు జిల్లాకు రూ.కోటి
- ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులు
- అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేయండి
- కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్లో పొంగులేటి
- రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**
హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు మరో 24 గంటల వరకు మరింత అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి ఆదేశించారు. ఏవిధమైన ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. గడిచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ వర్షాలు కురిశాయని, దానిని దృష్టిలో పెట్టుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మరో రెండు, మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్ ఉన్న మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో తీసుకోవాల్సిన చర్యలపై ఆయా జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేశారు. వరద సహాయ చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి మంజూరు చేశామని, అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. సహాయ చర్యలను పర్యవేక్షించేందుకు ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ ఐఏఎస్ అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించినట్లు వివరించారు. అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కి పిలిపించాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్, మెట్రో వాటర్బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.


## ప్రకృతి ప్రకోపం..46మంది బలి

**జమ్ము:**జమ్ము కశ్మీర్లోని మారుమూల పర్వత పంక్తుల నడుమ గ్రామం చోసిటిలో భారీ విషాదం నెలకొంది. ఉధృత స్థాయిలో గురువా రం ఇక్కడ తీవ్రస్థాయి మేఘాపాతం (క్లౌడ్ బ రస్ట్ ) భారీ స్థాయిలో ప్రాణనష్టానికి దారితీసిం ది. గురువారం సాయంత్రానికి 46 మంది మృత్యువాత పడ్డారు. 200 మంది వరకూ జాడతెలియకుండా పోయారు. గంటలు గడుస్తున్న కొ ద్దీ మృతుల సంఖ్య పెరుగుతూ పోవడంతో ఇక్కడి కిస్త్వాడ్ జిల్లాలోని ఈ పర్వత కుగ్రామం అతలాకుతలం అయింది. గురువారం ఇక్కడ దట్టమైన మబ్బులతో కుండపోత వర్షాలు , ఆకస్మిక వరదలతో జనం జలపోటుకు గురయ్యారు. అసలే పర్వతాలు , పై నుంచి విరామం లేకుండా పడే వానలు, తరుముకొచ్చిన వరదలతో స్థానికులు కకావికలులయ్యారు. ఈ ప్రాంతంలో మాచైల్ మాతగా పిలిచే చండీ ఆలయానికి గత నెల 25న యాత్ర ఆరంభం అయింది. ఈ గ్రామమే యాత్రకు ఆరంభ ప్రాంతం, ఈ బేస్క్యాంప్ చోసిటి నుంచి దాదాపు 9 కిలోమీటర్ల దూరం వరకూ 9500 అడుగుల ఎత్తైన చోట ఉండే మాతా ఆలయానికి భక్తులు, యాత్రికులు వెళ్లుతుంటారు.ఈ క్రమంలోనే ఇప్పుడు ఇక్కడ భారీ ఎత్తున జనం గుమికూడారు. వారిని ఆకాశం శపించిందా? అనే రీతిలో మేఘాలు వీడకుండా వర్షించాయి. దీనితో జనం దిక్కుతోచని స్థితిలో దర్మరణం చెందారు. పలు ప్రాంతాలు ఇప్పుడు శిథిలాలమయంగా మారాయి. ఆకస్మిక వరదలతో ఫక్కా ఇళ్లు కొట్టుకుపోయాయి. జనం ఎటు పరుగులు తీసినా ఫలితం లేకుండా పోయింది. మృతులను గుర్తించడానికి సమయం పడుతుందని అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటిగంట వరకూ కుండపోత వానతో పరిస్థితి దిగజారింది. ఆకస్మిక వరదలలో సిఐఎస్ఎఫ్కు చెందిన ఇద్దరు జవాన్లు మృతి చెందారు. ఈ ప్రాంతంలో జాతీయ విపత్తు నిర్వహణ, ఎస్డిఆర్ఎఫ్, పోలీసు,సైన్యం స్థానిక కార్యకర్తల బృందాలు పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టాయి. పలు ప్రాంతాల్లో ఆకస్మిక వరదలతో సహాయక చర్యలకు విఘాతం ఏర్పడుతోంది. ఈ ప్రాంతంలో పరిస్థితి గురించి తెలియగానే అధికార యంత్రాంగం తక్షణం రంగంలోకి దిగిందని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. పరిస్థితిని ఆయన ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.ఇది అనూహ్య విషాద పరిణామం. యాత్రను వెంటనే నిలిపివేశామని ఆయన వివరించారు. వార్షికంగా ఇక్కడ ఈ శ్రావణ మాసంలోనే భక్తులు అత్యధిక సంఖ్యలో చందీ ఆలయానికి ఎంత కష్టం అయినా కొండల మీదుగా వెళ్లుతుంటారు. కొన్ని కుటుంబాలకు ఈ దేవతనే ఇలవేల్పు. ఆకస్మిక వరదలతో అనేక ఇళ్లు కొట్టుకుపోయి , పర్వతాల చరియల్లోకి



చేరాయి. దాదాపు వంద మందిని సహాయక బృందాలు రక్షించాయి. ఘటనపై లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రగాఢ సంతాపం తెలిపారు. ఉన్నతాధికారులతో మాట్లాడి తగు సహాయక చర్యలకు ఆదేశించారు. మాజీ సిఎం గులామ్ నబీ ఆజాద్, ప్రతిపక్ష నేత సునీల్ కుమార్ శర్మ ఇతరులు సంతాపం వ్యక్తం చేశారు. ఇంతవరకూ తమకు అక్కడి ఘటనలో ఎంత మంది ప్రాణాలు పోగొట్టుకున్నారనేది స్పష్టం కావడం లేదని, అధికారులు కూడా వెంటనే ఏమీ చెప్పలేకపోతున్నారని పలు పార్టీల నేతలు తెలిపారు.

## మరో 6 నెలలు సహకారం



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**
రాష్ట్రంలో సహకార ఎన్నికలు మరింత ఆలస్యం కానున్నాయి. సంస్థాగతంగా సభ్యత్వాల నమోదు ప్రక్రియ కొనసాగుతున్న కారణంగా సహకార సంస్థల పాలకవర్గం గడువును పెంచాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో రాష్ట్రంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ), ప్రా థమిక వ్యవసాయ పరపతి సంఘం(పీఏసీఎస్), టెస్కాబ్ మేనేజింగ్ కమిటీల గడువు మరో ఆరు నెలలపాటు పొడిగిస్తు రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి ఎం.రఘునందన్ జివో జారీచేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 904 సహకార సంఘాలు, తొమ్మిది డీసీసీబీ చైర్మన్లు తదుపరి ఆదేశాల వచ్చే వరకు పదవీలో కొనసాగనున్నారు. ఇదిలా ఉండగా, ఆరు నెలల లోపు కూడా ఎన్నికల నిర్వహణకు అవకాశాలు లేకపోలేదు. సభ్యత్వాలు పూర్తయి పరిస్థితులు అనుకూలించినట్లయితే ఈ ఆరు నెలల లోపే ఎన్నికలు నిర్వహించగలమని సంబంధిత అధికారి ఒకరు వెల్లడించారు.

TIMES OF VARTHA (14-08-2025)12_times of varha main (13-2).qxd 8/15/2025 7:13 AM Page 2



## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలోని గురువారం నాడు తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మాట్లాడుతూ గత రెండు మూడు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తుంగతుర్తి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు సూర్యాపేట జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో హైలాట్ జారీ చేశారు రానున్న 72 గంటల పాటు జిల్లాకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేశారు చెరువు పక్కన ప్రాంతంలో నివాసం ఉ ఒడే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలి అన్నారు. అవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటికి రాకూడదు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించినారు ప్రమాద కారణాలు దృష్టి లో తొట్టు ప్రాంతంలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అన్నారు. జలాశయాలు చెరువులు కుంటలను చూడడానికి వెళ్లకూడదని జలాశయాలు నిండుకుండలా మారి ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉందన్నారు వాగులను దాటడానికి ప్రయత్నించకూడదని అన్నారు. అధికారులు అందుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. చెరువులు కుంటలకు చూడడానికి ఎవరూ వెళ్లకుండా ప్రమాద సూచక బోర్డులని ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు తమ ఏరియాలో ఉన్న చెరువుల కుంటలను సందర్శించి ప్రమాద అంచున ఉన్న భారీ వర్షాల దృశ్య ప్రమాదం పొంచి ఉన్న నివాసంలో ఉండే ప్రజలు సురక్షత ప్రాంతాలకు చేరుకోవాలి.అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు ప్రమాదం కారణాల దృశ్య చెరువులు కుంటలను చూడడానికి వెళ్లరాదు. రైతుల పొలాల్లో విద్యుత్ మోటర్లు వద్ద జాగ్రత్తలు వహించాలి. విద్యుత్ స్తంభాలను గాని వైర్లను గాని చేతులతో తాకకూడదు నేరుగా నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్ళరాదు వాగులు వంకలు, బిడ్జిలపై నుండి పొంగి సమయంలో దాటడానికి ప్రయత్నించరాదు అని అన్నారు. పాడైన పాత భవనాల కింద శిధిల వస్తిలో ఉన్న భవనాల పక్కన నివాసం ఉండరాదన్నారు.

## బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



భరతమాత ముద్దుబిడ్డ తొలి తెలుగు బహుజన చక్రవర్తి మొగలాయి పాలకుల గుండెల్లో వణుకు పుట్టించి ఏడున్నర నెలలు గోల్కొండ సామ్రాజ్యాన్ని పాలించి ప్రజా నాయకుడిగా పేరుపొందిన బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారుసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా చిన్న గూడూరు లోగోపా చిన్న గూడూరు మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి గౌడ్ సమన్వయంతో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలలోముఖ్య అతిథిగా గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ గారు తొర్రుర్ మండల గోపా అధ్యక్షులు రాయిపెల్లి యాకయ్య గౌడ్ కౌండిన్య సహకార పరపతి సంఘ ప్రదాన కార్యదర్శి కుంభం మహేశ్ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 17వ శతాబ్దంలో భారతదేశం మీద మొగల్ ల వలస పాలన కొనసాగుతుంది ఆ రోజుల్లో స్థానిక రాజ్యాలు మొగల్ పాలనకు తలవంచాయి మొఘల్ సైన్యాలకు తొత్తులుగా స్థానికంగా ఉన్న ధరలు జమీందారులు పనిచేస్తూ పేద ప్రజలను బడుగు బలహీన వర్గాలను దోచుకునేవారు భారత దేశవ్యాప్తంగా దోపిడి పాలన కొనసాగే సందర్భంలో దక్షిణ భారతదేశంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ సర్దార్ సర్వాయి పాపన్న మహారాజులు మాత్రమే మొగల్ పాలనకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాటం చేసి తరిమికొట్టారు పేద ప్రజలకు అండగా దోపిడీ పాలన వ్యతిరేకంగా భరతమాత ఉ క్కు సంకెళ్లను తెంచడానికి ప్రాణాలను పణంగా పెట్టి పోరాటం చేశారులి ఎక్కే సింహాసనం మొక్కితే రాదు ఎదురు వెళ్లి ఢీ కొట్టి నిలబడితే వస్తుంది అని చాటి చెప్పిన అగ్గిపిడుగు అట్టడుగు వర్గాల జీవితాల్లో వెలుగులు నింపడానికి చివరి శ్వాస వరకు పోరాడిన దేశాలు బహుజనుల ఆత్మగౌరవ రక్షణకు రాజ్యాధికారమే సరియైన సమాధానమని విశ్వసించిన యోధుడు గోల్కొండ ను ఏలిన మొట్టమొదటి తొలి తెలుగు బహుజన చక్రవర్తి గెరిల్ల యుద్ధ వ్యూహంతో తురుష్కులను తరిమికొట్టిన గొప్ప యుద్ధ వీరుడు పాపన్న అని అన్నారు సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ తెలంగాణ ప్రాంతంలోని జనగాం జిల్లా కిలాషాపూర్ గ్రామంలో సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టి చిన్నతనంలోనే పెత్తందారులకు జమీందారులకు వ్యతిరేకంగా పోరాటం చేసినటువంటి వాళ్ళ నాన్నగారి వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని కమ్మరి కుమ్మరి చాకలి మంగలి దూదేకుల పద్మశాలి ముదిరాజ్ వంటి సబ్బండ వర్గాలను ఏకం చేసి నెమ్మది నెమ్మదిగా సైన్యాన్ని చేకూర్చుకొని గెరిల్లా యుద్ధ తంత్రాలు సైతం నేర్చుకుని తన సామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకున్నాడు పాపన్న లక్షలాది గుర్రాలు ఒంటెలు ఏనుగులు సైనిక బలం ఆధునిక యుద్ధ సామాగ్రి ఉండడం వల్ల విజయ విహారంతో దూసుకుపోతూ సుమారుగా ఇరవై ఒక్క కోటలు కట్టించినటువంటి చక్రవర్తి ఇలా ఒక్కొక్క ప్రాంతాన్ని విముక్తి చేస్తూ అక్కడ కోటలో నేర్పిస్తూ ప్రజా పరిపాలన ఏర్పాటు చేసేవాడు మొగళ్ళు పంపించిన హైదరాబాద్ గవర్నర్ జనరల్ రుస్తుందిల్ ఖాన్ ఖాసీం ఖాన్ లను పాపన్న చంపివేయడంతో భారతదేశంలో మొగల్ పాలకులు ఈ ప్రాంతంలో కాలు పెట్టాలంటే భయపడేటువంటి పరిస్థితిని సృష్టించిన ఘనత సర్దార్ సర్వాయి పాపన్నది మరి ఇలాంటి వీరుని యొక్క చరిత్ర భావితరాలకు తెలియాలంటే తప్పనిసరిగా పాఠ్యపుస్తకాల్లో పాపన్న చరిత్రను లిఖించాల్సినటువంటి అవసరం ఉంది అంతేకాదు ఒక ఉపవాచకంగా పాపన్న చరిత్రను భావితరాలకు అందించాలని అదేవిధంగా గత పాలకులు ఎన్నో సంవత్సరాల డిమాండ్ల అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న యొక్క జయంతిని, వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం అభినందనీయం అని అదే విధంగా రాబోయే కాలంలో సర్వాయి పాపన్న వారసత్వాన్ని పుణ్యం పుచ్చుకొని బహుజనులందరూ ఏకమై రాజ్యాధికారం దిశగా సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ బిజెపి ఆధ్వర్యంలో ఉచితంగా జాతీయ జెండాల పంపిణీ...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు గురువారం నా డు హర్ ఘర్ తిరంగా మహెూత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రతి ఇంటిపైన జాతీయ జెండా నీ కట్టి దేశభక్తిని చాటుకోవాలని దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు ఇవ్వడం జరిగింది. ఆయన పిలుపుమేరకు బాన్సువాడ పట్టణంలో బిజెపి బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలోహర్ ఘర్ తిరంగాలినిర్వహించి ఇంటి ఇంటికి.షాపు లలో జాతీయ జండాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, మోహన్ రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షుడు గం గా రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, ఉమేష్, పట్టణ ఉపాధ్యక్షుడు గజ్జల మహేష్, సిద్ది బాల్రాజ్, రామకృష్ణ, పట్టణ కార్యదర్శి సాయి. ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు చీకటరాజు, సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ శంకర్, బిజెపి నాయకులు అశ్విన్, విశాల్, సురేష్, దత్తు, నాగరాజు, బాలు, సుధాకర్, సంతోష్, తదితరులు, పాల్గొన్నారు.

## వరి ఉత్పత్తిలో బాన్సువాడ మొదటి స్థానం...

### పోచారం శ్రీనివాస్ రెడ్డి వెల్లడి...

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడబీ

వరి ఉత్పత్తిలో బాన్సువాడ నియోజకవర్గం తెలంగాణలో మొదటి స్థానంలో ఉందని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచరం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని బుడ్మి గ్రామంలో గురువారం రూ.26 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాంను ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసులబాలరాజ్తోకలిసిప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాకోర , జలాల్పూర్ ప్రాంతాలకు నిజాంసాగర్ కాల్వల ద్వారా నీటిని అందించేందుకు రూ. 300 కోట్లు ఖర్చు చేసి సిద్దాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు పనులు చేపడు తున్నట్లు తెలిపారు. బుడ్మి గ్రామంలోని హరిజనవాడలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 20లక్షలు మంజూర య్యాయన్నారు. వ్యవసాయ గోదాంలు రైతులకు ఎంతో ఉపయోగ డుతుందని, టఉత్పత్తులను నిల్వ చేసుకోవడానిక ైతులకు అవకాశం కలిగిందన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు అన్నదాతలకు అండగా నిలుస్తాయని, రైతాంగం సంతోషంగా ఉన్నప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. రైతుల ఆర్థిక అభివృద్ధికి సహకార వ్యవస్థ ఎంతగానో దోహద పడుతుందన్నారు. గతంలో గోదాముల కొరత వల్ల పంటలకు నష్టం వాటిల్లిన సందర్భాలు న్నాయని, గోదాంల నిర్మాణాల వల్ల సమస్యలు తగ్గి రైతుల ఆదాయం పెరగడానికి తోడ్పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బుడ్మి సహకార



సంఘం అధ్యక్షుడు గంగుల గంగారం, ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, నాందేవ్, గోపాల్ రెడ్డి, ఎజాజ్, పిట్ల శ్రీధర్, అంజిరెడ్డి, గురువినయ్, సుధాకర్ గౌడ్, ఖమ్రు, గోపాలకృష్ణ, వెంకట్ రాములు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

- అన్ని శాఖల అధికారులతో రివ్యూ సమావేశం
- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సూచనలు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సూచించారు. గురువారం బిక్కనూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఆయన సమగ్ర సమాచారం సేకరించారు. అనంతరం మాట్లాడుతూ, గ్రామాల్లో తలెత్తుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎమ్మార్వో సునీత, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఎంఈఓ దేవేందర్, విద్యుత్ ఏఈ సంశీంకీర్త్, ఇరిగేషన్ ఏఈ ఆనందం, మండల వైద్యాధికారి హేమీమా, ఆరోగ్య శాఖ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడి సూపర్వైజర్లు, వ్యవసాయ శాఖ ఏవోలు, ఏఈఓలు, సామాజిక సంక్షేమ వార్డెన్లు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఎమ్మార్పీలు, పశువర్ధక శాఖ డాక్టర్లు, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ, రోడ్డు భవనాల శాఖ, హౌసింగ్ శాఖ ఏఈలు, అటవీ శాఖ, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్, ఫిషరీస్ ఫీల్డ్ అసిస్టెంట్, ఇందిర క్రాంతి ఏపీఎంలు, సీసీలు, రెవెన్యూ ఆర్ఐలు, సర్వేయర్లు, ఎక్సైజ్ శాఖ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దాం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

సర్దార్ సర్వాయి పాపన్న ఉద్యమస్ఫూర్తిని కొనసాగించాలని గోప ( గౌ%ఎ%డ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ) జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని దాశరథి సెంటర్లో గోప మండల కమిటీ అధ్యక్షుడు గాడిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న పూర్వపురంగల్ జిల్లా కిలాసపూర్ గ్రామంలో జన్మించాడు. మారుమూల గ్రామం గీతా కార్మిక కుటుంబంలో పుట్టి 16వ శతాబ్దంలో దొరలు,జాగీర్దారులు, మొగల్ సైన్యాన్ని ఎదిరించి అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ గోల్కొండ కోటకు రాజయ్యాడు. నాటి పాలకుల ఆకృత్యాలు మితిమీరిపోవడంతో వారి నుంచి ప్రజలను కాపాడాలని 12 మంది గిరిల్లా సైన్యంతో మొదలై తిరుగుబాటు ప్రారంభించిన ఘనత సర్దార్ సర్వాయి పాపన్నది. ఆ మోడీని ఆశయ సాధన కోసం ప్రతి గౌడ బంధువు కృషి చేయాలని తెలిపారు. ఆర్ యాకయ్య గౌడ కులస్తుల చరిత్రను పాట రూపంలో గౌడ కులస్తుల చరిత్ర ను తెలియజేశాడు ఈ కార్యక్రమంలో గోప డివిజన్ కమిటీ ఉపాధ్యక్షుడు కొమురెల్లి. జిల్లా యువజన సంఘం కార్యదర్శి గాడి పెల్లి అనిల్ స్థానిక గౌడ సంగం నాయకులు మల్లేష్ వీరన్న భద్రయ్య వెంకన్న జీవన్ రవి రమేష్ యాదగిరి సుధీర్ సారయ్య తదితరులున్నారు

## ప్రపంచంతో అప్మెల్ పోటీ పడాలి

### అప్మెల్ అభివృద్ధికి చర్యలు

### రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రపంచంతో పోటీ పడే స్థాయికి సింగరేణి అనుబంధ సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ హెవీ మిషనరీ ఇంజనీరింగ్ లిమిటెడ్ (అప్మెల్) ఎదగాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. గురువారం ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ పట్టణానికి సమీపంలో ఉన్న ఇబ్రహీంపట్నం లోని సింగరేణి అనుబంధ సంస్థ అప్మెల్ ను సింగరేణి సిఎండి బలరాం తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులు , అనంతరం మీడియాతో మాట్లాడాతూ, ప్రపంచవ్యాప్తంగా కొత్త పరిశ్రమల విడిభాగాలు తయారీ, పాత విడిభాగాలను మరమ్మతు చేసి సరఫరా చేస్తున్న ఇంజనీరింగ్ సంస్థలకు అప్మెల్ కన్నా మించి మిషనరీ, మానవ వనరులు లేవని తెలిపారు. అప్మెల్ లో పనిచేసే అధికారులు, కార్మికులకు కావాల్సింది ఒక నిబద్ధత, ప్రపంచంతో పోటీ పడగలం అన్న ఆలోచన, ఉన్న వ్యవస్థను సక్రమంగా వాడుకోవడం ఎలా అన్న తపన ఉంటే చాలని, మనం ప్రపంచంతో పోటీ పడగలమని భరోసా కల్పించారు. ఈ సంస్థను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు త్వరలోనే ఒక కన్సల్టెన్సీని నియమిస్తామని, వారు స్థానిక పరిస్థితులను అధ్యయనం చేసి, నివేదిక ఇస్తారని తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా ఏ తరహాలో ముందుకు పోవాలో ఆలోచన చేసి, నిర్ణయం తీసుకుంటామన్నారు. అధికారులు, సిబ్బంది ఎంత బాగా పనిచేస్తే అంత బాగా లాభాలు సాధిస్తామని, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, అదే విధంగా రాష్ట్రాల ప్రగతికి దోహదపడవచ్చునని తెలిపారు. సంస్థను, ఉన్న మిషనరీని పరిశుభ్రంగా ఉంచాలని, యంత్రాలకు ఓవరాలింగ్ చేయాలని, రంగులు వేయాలని ఆదేశించారు. పనిచేసే సిబ్బంది తప్పకుండా భద్రతా చర్యలు పాటించాలని సూచించారు. కార్మికుల శ్రమ, ఉన్నత ఆలోచనలతోనే ఈ పరిశ్రమ ముందుకు పోతుందని తెలిపారు. ఈ పరిశ్రమ సింగరేణి కాలరీస్ కు అవసరమైన కొత్త యంత్రాలు తయారు చేయడం, పాత యంత్రాల మరమ్మత్తు వరకే పరిమితం కాకుండా రాష్ట్రంలోనే కాదు, దేశానికి అవసరమైన ఆర్డర్స్ తీసుకొని భేల్ మాదిరిగా అప్మెల్ పనిచేస్తుందని, థర్మల్ పవర్ స్టేషన్స్ కు అవసరమైన యంత్రాలు, యంత్రాల మరమ్మత్తు చేస్తుందని, ఈ సంస్థను భవిష్యత్తులో ఏ విధంగా అభివృద్ధి చేయాలని ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ఈకార్యక్రమంలో సింగరేణి సిఎండి బలరామ్, అప్మెల్ అధికారులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
15-08-2025


# ఓపిఎస్ కై మహా ధర్నాను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) ను రద్దుచేసి, పాత పెన్షన్ స్కీమ్(ఓపిఎస్) ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న హైదరాబాద్ లో నిర్వహించూ మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (పిఆర్టియు టిఎస్) కాసీపేట మండల శాఖ అధ్యక్షుడు గంప శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. గురువారం జిల్లాలోని కాసీపేట మండలం ధర్మరావు పేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో యూనియన్ ఆధ్వర్యంలో మహా ధర్నా వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాల భద్రత, భరోసా కు ముప్పుగా పరిణమించిన సిపిఎస్ రద్దు చేయాలని, ఓపిఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ, సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరా పార్కులో ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పిఆర్టీయు టిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి సారధ్యంలో నిర్వహించు మహా ధర్నాకు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఓపిఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. గత కొంతకాలంగా కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల్లో వ్యక్తమవుతున్న ఆందోళనను దృష్టిలో ఉంచుకొని యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యుపిఎస్) పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టే యోచనలో ఉన్నప్పటికీ అది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని తెలిపారు. 30 సంవత్సరాలు పనిచేసిన ప్రభుత్వ ఉద్యోగికి భద్రత కోసం పాత పింఛన్ విధానం ఒకటే పరిష్కారమని స్పష్టం చేశారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలో ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

## తుంగతుర్తి వైట్ హౌస్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ

### ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తుంగ తుర్తి మండల కేంద్రంలోని సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ మంత్రి వర్యులు రాం రెడ్డి దామోదర్ రెడ్డి నివాసంలో ఉదయం 8 గంటలకు 79 వ స్వాతంత్ర దినోత్సవ జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు ఏఐసీసీ సభ్యులు రాం రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి హాజరు కానున్నారు. ఈ కార్య క్రమంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ విభాగం, మహిళా కాంగ్రెస్,సేవాదళ్ వివిధ విభాగాల నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొనవలసిందిగా కోరుతున్నారు.

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ షబ్బీర్ అలీ తండ్రి వజీర్ ఇటీవల మరణించగా గురువారం షబ్బీర్ అలీ నివాసంలో పట్టణ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షుడు మొయ్య రాంబాబు మాట్లాడుతూ, ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు బండి సదానందం యాదవ్ ఆధ్వర్యంలో షబ్బీర్ అలీ కుటుంబానికి 50 కిలోల బియ్యం, 2021 రూపాయల నగదును అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన సదానందం యాదవ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ మాట్లాడుతూ, ఎల్లవేళలా ఆటో యూనియన్ కు అండదండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ మాజీ గౌరవ అధ్యక్షుడు రాగిడి రాంరెడ్డి, యూనియన్ నాయకులు బత్తిని రాజేశం, సాగర్ యాదవ్, తోట రాజు, పంబాల శ్రీనివాస్, ఆటో డ్రైవర్లు, ఓనర్లు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి

### మండల తహశీల్దార్ సతీష్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



దేశం కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు తమ ప్రాణాలను, జీవితాలను త్యాగం చేశారని, ప్రతి ఒక్కరు అటువంటి మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని మండల తహశీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. పట్టణానికి చెందిన మాజీ ఆర్మీ జవాన్, ప్రస్తుతం సింగరేణి ఏరియా ఎస్ అండ్ పిసి ఉద్యోగి అయినా రాజేష్ పిహాల్వన్ స్వయంగా రచించిన రెండు పుస్తకాలను గురువారం మండల తహశీల్దార్ కార్యాలయంలో మండల తహశీల్దార్ సతీష్ కుమార్ కు తన సతీమణి రాణి పిహాల్వన్ తో కలిసి బహుకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, ఆర్మీ జవాన్ గా దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహించి, కార్గిల్ యుద్ధంలో సైతం పాల్గొని, నేడు తరగని అదే దేశభక్తితో ప్రజలందరూ దేశం కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల జీవిత చరిత్రలు తెలుసుకొనేలా, ప్రతి ఒక్కరిలో దేశంపై అభిమానం కలిగేలా తన రచనలతో స్ఫూర్తి కలిగించడం అభినందనీయమని కొనియాడారు. కాగా రాజేష్ పిహాల్వాన్ 19 సంవత్సరాలు ఆర్మీ జవాన్ గా దేశానికి సేవలందించి, కార్గిల్ పోరులో దేశానికి తన సేవలు అందించారు. అదేవిధంగా గత 16 సంవత్సరాలుగా సింగరేణి ఏరియాలోని ఎస్ అండ్ పిసి విభాగంలో విధులు నిర్వహిస్తూనే, ప్రజల్లో దేశం పై అభిమానం కలిగేలా రచనలు చేయడంతో పాటు స్వయంగా దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న వారి జీవిత చరిత్రలు అందరికి తెలిసేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తనలోని దేశభక్తిని అక్షర రూపంగా మారుస్తూ, దేశభక్తి ఉట్టి పడేలా ఐదు పుస్తకాలు రచించాడు. నేడు మండల తహశీల్దార్ సతీష్ కుమార్ కు తాను రచించిన ఐదు పుస్తకాలు నుండి రెండు పుస్తకాలు. బూంద్ బూంద్ ఖూన్ దే గయే, భారత్ మాతా కీ గోద్ మే అను తాను రచించిన రెండు పుస్తకాలు బహుకరించారు.

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు



వాతావరణ శాఖ అంచనాల ప్రకారం భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లాకు అధికారిక హెచ్చరిక జారీ చేయడం వలన ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు గురువారం ప్రకటనలో సూచించారు. ప్రజలందరూ వర్షాల సమయంలో అవసరం లేకపోతే ఇళ్ల బయటికి వెళ్లకూడదని, లోతైన గుంతలు, కాలువలు, మురుగు ప్రవాహ ప్రాంతాలు, వరద ప్రాంతాల నుండి దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభాల వద్ద వెళ్ల కూడదని, గృహాల వద్ద నీటి నిలువలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏవైనా అత్య వసర పరిస్థితుల్లో పౌరులందరూ హెల్ప్ లైన్ నెంబర్ 1800-425-3611, ల్యాండ్ లైన్ నెంబర్ 08736-293611, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఎంఏ సమీర్ సెల్ నెంబర్ 9000377987, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం గోపికృష్ణ సెల్ నెంబర్ 9550661292 నకు తక్షణమే సమాచారం అందించాలని సూచించారు. అత్యవసర సహాయం కోసం హెల్ప్ లైన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## ప్రకృతి విపత్తులలో ప్రజల రక్షణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నాం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



వాతావరణ శాఖ సూచన మేరకు రాబోవు 2 రోజులలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజల రక్షణ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల పట్టణం తిలక్ నగర్ ప్రాంతంలో గల చెరువును డిసిపి ఏ భాస్కర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో వరద పరిస్థితులను ఎదుర్కొనేందుకు, ప్రజల రక్షణ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లాలోని కాజ్ వే లు, వాగులు, నదుల వద్దకు ప్రజలు ఎవరు వెళ్లకుండా పోలీస్, రెవెన్యూ, పంచాయతీ శాఖల అధికారుల సమన్వయంతో బందోబస్తు ఏర్పాటు నిర్వహిస్తున్నామని, లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను వరద పరిస్థితుల దృష్ట్యా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో వరదలకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చిన ఎదుర్కునేందుకు 90 మంది సభ్యులతో 3 ఎస్డిఆర్ఎఫ్ బృందాలు, జిల్లా అధికారులతో సిద్ధంగా ఉన్నామని, ప్రజల రక్షణకు కావలసిన పరికరాలు అందుబాటులో పెంచడం జరిగిందని, పోలీసు అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచామని తెలిపారు. ప్రభుత్వ సూచన మేరకు మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళవద్దని, జిల్లాలోని పాఠశాలలకు గురువారం సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రాణ నష్టం, పశు నష్టం, ఆస్తి నష్టం జరగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, ఉన్నతాధికారుల మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజల రక్షణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ బోనాల పండుగకి 600 ఏళ్ల చరిత్ర



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామంలో ఊర ముత్యాలమ్మ తల్లికి కుల మతాలకు అతీతంగా బోనాలు సమర్పించారు తెలంగాణ బోనాల పండుగ 600 ఏళ్ల చరిత్ర కలిగిన ఒక ప్రముఖ సాంస్కృతిక ఉత్సవం. ఈ పండుగలో మహిళలు అమ్మవారికి బోనం (ఆహారం) సమర్పిస్తారు. ఆషాడ మాసంలో ఈ వేడుకలు గంటలు ఊరేగింపులు,నృత్యాలు, భవిష్యవాణి రంగం వంటి అంశాలను కలిగి ఉంటాయి. అయితే బోనాల పండుగ 600 సంవత్సరాల పైగా చరిత్రను కలిగి ఉంది. పల్లవుల పాలన కాలం నుండి ఈ పండుగకు మూలాలు ఉన్నాయని చరిత్రకారులు చెబుతున్నారు. తరువాత, కాకతీయ రాజులు, శ్రీకృష్ణ దేవరాయలు, కుతుబ్ షాహీలు కూడా ఈ పండుగను వైభవంగా జరుపుకున్నారు. ఈ కుతు బ్షాహీలు ఈ పండుగను నెల రోజులపాటు జరుపుకునేవారు, అయితే హైదరాబాద్ బోనాల పండుగ 1869 తర్వాత నుండి ప్రస్తుత రూపంలో విస్తృతంగా జరుపుకోవడం ప్రారంభమైంది. గుండెపూరి గ్రామ ఆడపడుచులు అందరూ అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు...

## లవణం దంపతుల విగ్రహాలను ఆవిష్కరించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సునాడ నియోజకవర్గం రుద్రూర్ మండలం అక్బర్ నగర్‌లో సంస్కార్ ప్రకృతి ఆశ్రమంలో సంస్కార్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థకులు, ప్రముఖ సంఘ సంస్కర్తలు, జోగిని వ్యవస్థ నిర్మూలన కొరకు పోరాటం చేసిన లవణం హేమలత లవణం దంపతుల విగ్రహావిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాలను ఆవిష్కరించిన పోచారం , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు , మంతెనసత్యనారాయణ అనంతరం ఏర్పాటుచేసిన సభలో వారు మాట్లాడుతూ సమాజానికి లవణం దంపతులు చేసిన సేవలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు, సంస్కార్ ఆశ్రమం సిబ్బంది తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు బ్రిడ్జి డామేజ్



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

నూతనకల్ మండల కేంద్రంలో ఈరోజు గుండ్ల సింగారం రోడ్డు డ్యామ్ సీఈవో జడ్పీ, డి ఎల్ పి ఓ గారు పరిశీలించినారు. తదుపరి మండల కేంద్రంలోని దుకాణాల సముదాయం తవ్విన ఘాతును మరియు వర్షం కారణంగా శిథిలమైన గృహాలను తాలసింగారంలోని రోడ్డు డ్యామును పరిశీలించనైనది మరియు తాళ్లసింగారం చెరువు పూర్తిస్థాయిలో నిండి ఉన్నందున రోడ్డు డ్యామ్ మీదుగా ప్రమాదం జరగకుండా రాకపోకలను నిలిపివేయుటకు సూచించనైనది. ఈ కార్య క్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో సునీత, ఎంపీఓ శశికళ, పి ఆర్, తాసిల్దార్ సిబ్బంది, పంచాయతి సెక్రటరీ రవి శర్మ, పలువురు రైతులు పాల్గొన్నారు.

## టిపిసిసి ప్రధాన కార్యదర్శికి సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి /భిక్కనూర్



కామారెడ్డి జిల్లా కేంద్రంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్ర శేఖర్ రెడ్డిని రాజంపేట మండలం గుండారం ఎంపిటిసి, రాష్ట్ర ఎంపిటిసి ల ఫోరమ్ సభ్యులు హాజీ నాయక్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ గ్రామీణ మండలం తాడుకోలు గ్రామంలో గురువారం నాడు గ్రామ కాంగ్రెస్ నాయకుడు పుట్టిస్తాయిలు తమ్ముడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు, ఉన్నారు.

TIMES OF VARTHA (14-08-2025)12_times of varha main (13-2).qxd 8/15/2025 7:13 AM Page 4





# ఐఎన్టియుసి తోనే సింగరేణి పరిరక్షణ

**గుర్తింపు సంఘంగా ఏఐటియుసి విఫలం**

**జిఎం కార్యాలయం ఎదుట ఐఎన్టియుసి ఆధ్వర్యంలో మహా ధర్నా**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




సింగరేణి కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ కార్మిక సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని, అందుకే ఐఎన్టియుసి ఆ బాధ్యతలు తీసుకుందని, ఐఎన్టియుసి తోనే సింగరేణి పరిరక్షణ సాధ్యమవుతుందని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య లు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి సింగరేణి వ్యాప్తంగా ఐఎన్టియుసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా గురువారం ఏరియాలోని ఏరియా జిఎం కార్యాలయం ఎదుట ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించి, అనంతరం ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాంశెట్టి నరేందర్, దేవి భూమయ్య లు మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల హక్కులు ఉద్యోగ భద్రత సంక్షేమం కోసం ఐఎన్టీయూసీ పోరాడుతుందని తెలిపారు యాజమాన్యం తన మొండివైఖరి నిర్లక్ష్య ధోరణి డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టియుసి చిత్తశుద్ధితో నిరంతరం కృషి చేస్తుందని గుర్తు చేశారు. మెడికల్ అటెండెన్స్ రూల్స్ ను మార్చాలని, జూలై 31 జరిగిన మెడికల్ బోర్డులో కార్మికులు అన్యాయం జరిగిందని, వెంటనే ఆ బోర్డును రద్దుచేసి, మరల నిర్వహించాలని డిమాండ్ చేశారు. అండర్ గ్రౌండ్ లో అన్ ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్స్, ఈపి ఆపరేటర్లకు సర్ఫేస్లో సూటబుల్ జాబ్ ఇవ్వాలన్నారు. కార్మికుల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులకు చెల్లిస్తున్నట్లుగా పెర్క్ పై ఐటి కార్మికుల తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో నూతన గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సేఫ్టీ ట్రైపాడ్ సమావేశాలు గత 18 నెలలుగా జరగలేదని, ప్రమాదాలు నివారణకై వెంటనే సేఫ్టీ ట్రైపాడ్ సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ గత ఆర్థిక సంవత్సరం 2024-25లో సింగరేణికి వచ్చిన లాభాల నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటాను వెంటనే ప్రకటించాలని కోరారు. అదే విధంగా మారు పేర్ల సమస్యను పరిష్కరించి, కార్మికులకు న్యాయం చేయాలన్నారు. వివిధ కారణాలతో ఉద్యోగాల కోల్పోయిన డిస్మిస్ కార్మికులకు మరొక అవకాశం కల్పించాలని తెలిపారు. విజిలెన్స్ విభాగంలో దాదాపు 3700 కేసులు పెండింగ్లో ఉన్నాయని, దీంతో కార్మికుల తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని మెగా లోక్ అదాలత్ ఏర్పాటుచేసి, ఈ కేసులను ఒకేసారి పరిష్కరించలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళ కార్మికుల కొరకు ప్రత్యేక సదుపాయాలు (టాయిలెట్లు, రెస్ట్ రూమ్ తదితర) ఏర్పాట్లు చేయాలన్నారు. కార్మికులకు నాణ్యమైన పనిముట్లు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ నాయకులు మిట్ట సూర్యనారాయణ, జగన్నాథ చారి, సంగ బుచ్చయ్య, ఏరియా కార్యదర్శులు కే ఓదేలు, దొరిశెట్టి చంద్రశేఖర్, డి బిక్షపతి, ఆంజనేయులు, కల్పన, మేడ సమ్మయ్య, రాజయ్య, కృష్ణమోహన్, అన్ని గనుల, విభాగాల పిట్ కార్యదర్శులు, అసిస్టెంట్ పిట్ కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్షిక పాస్ సదుయాపాన్ని వాహనదారులు వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జాతీయ రహదారుల సంస్థ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కల్పించిన వార్షిక పాస్ అవకాశాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జాతీయ రహదారుల సంస్థ మంచిర్యాల పిఐయు డిప్యూటీ మేనేజర్ (టెక్) హర్షకుమార్ గుప్తా, అధికారులతో కలిసి వార్షిక పాస్ సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, వార్షిక రుసుము రూ.3 వేలతో 200 ఉచిత టోల్ ప్రవేశాల అనుమతి సదుపాయాన్ని జాతీయ రహదారుల సంస్థ విడుదల చేసిందని, దేశంలోని జాతీయ రహదారులు, ఎక్స్ప్రెస్ హైవేలపై వర్తించేలా ఆగస్టు 15 నుండి అమల్లోకి రానుందని తెలిపారు. ఈ సదుపాయం సొంత వాహనా లకు ఎంతో ప్రయోజకరమని, యాక్టివేషన్ తేదీ నుండి ఒక సంవత్సరం కాలంలో 200 ట్రిప్పు లు ఉచితంగా ప్రయాణించేందుకు అవకాశం ఉంటుందని, ఒక జత ఎంట్రీ, ఎగ్జిట్ ఒక ట్రిప్పుగా లెక్కించబడుతుందని, వాణిజ్యపరమైన వాహనాలకు ఈ సదుపాయం వర్తించదన్నారు. ఈ వార్షిక పాస్ ను రాజ్ మార్గ్ యాత్ర మొబైల్ అప్లికేషన్, ఎన్హెచ్ఎఐ వెబ్సైట్లో పొందవచ్చునని, ఫాస్ట్ టాగ్ ధృవీకరించబడిన తరువాత వార్షిక పాస్ పని చేస్తుందని, రుసుము చెల్లించిన 2 గంటల లోపు సంబంధిత రిజిస్టర్ పాస్ టాగ్ అమల్లోకి వస్తుందని, ఫాస్ట్ లో ఉన్న పాత బాలెన్స్ నూతన విధానాలకు వర్తింపజేయదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, వార్డులు, మందుల నిల్వలు, ల్యాబ్, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి ప్రజలతో మాట్లాడి, ఆరోగ్య కేంద్రంలో పొందుతున్న వైద్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆధునికరించి ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, అవసరమైన మందులను ఆసుపత్రిలో అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించి సమయపాలన పాటించాలని సూచించారు. అనంతరం కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి, తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంలో భాగంగా అమలు చేస్తున్న మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా అంటూ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. తరగతి గదులు, వంటశాల, మూత్రశాలలు, పరిసరాల పరిశుభ్రత పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థినులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘర్ ఘర్ తిరంగా అభయాన్

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ఘర్ ఘర్ తిరంగా అభయాన్ కార్యక్రమంలో భాగంగా చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో చిన్న పిల్లలతో తో కలిసి జాతీయ జెండాను ఇంటిపై ఎగరవేసిన మండల బిజెపి అధ్యక్షుడు కొండ గోపి.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డిసిసిబి చైర్మన్ దొండపాటి, ఖమ్మం మేయర్ నీరజ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు వంకాయల పాటి సత్యనారాయణ, సుజాతల కుమార్తె వివాహ సందర్భంగా డిసిసిబి చైర్మన్ దొండపాటి ,ఖమ్మం మేయర్ నీరజ ,పలువురు ఆశీర్వచనాలు అందజేసినారు.కార్యక్రమంలోతాసిల్దార్ కరుణాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సోయం రఘు,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ,సిపిఐ జిల్లా జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి,సిపిఎం నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, మడుపల్లి గోపాలరావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులుకోలేటి నాగేశ్వరరావు,మండల టిఆర్ఎస్ అధ్యక్షులు పుల్లయ్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు, మంకెన రమేష్,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య , ఆదర్శ స్కూల్ ప్రిన్సిపాల్ చావ అరుణకుమార్ ,వంకాయలపాటి లచ్చయ్య, అంబటి వెంకటి, ఆలస్యం బసవయ్య ,గ్రామ కార్యదర్శి చిరంజీవి, వైద్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ కృష్ణారావు, డాక్టర్ వేణు, ఏఎన్ఎంలు సుజాత,పావులూరి మల్లికార్జునరావు,వేపూరి రవీంద్రబాబు,నన్నకగోపాలరావు,షేక్ మదర్ సాహెబ్ ,రౌతు అప్పారావు,ఎల్లంపల్లి సతీష్, ఆలస్యం రవి, తోటకూరి వెంకట నరసయ్య,ఎల్లంపల్లి చిన్నప్పరావు ,కొల్లి బాబు నెల్లూరి రమేష్, గుడిపూడి మాధవరావు,కోన శ్రీనివాసరావు,సామినేని అప్పారావు, పూర్ణచంద్ర రాజు , పందిరి రామయ్య, పొన్నం రామచంద్రరావు, తన్నీరు నరసింహారావు, నన్నక నాగేశ్వరరావు, వెచ్చ రాంబాబు ,వెచ్చ మంగపతి రావు ,సామినేని అప్పారావు, యలముడి శ్రీనివాసరావు,తాటికొండ రామకృష్ణ, మండేపూడి మదన్, ఆళ్ల రవీంద్ర, దొండపాటి నాగేశ్వరరావు, అంబటి లచ్చయ్య, నన్నక రాము , బోడెపుడి కిరణ్, ,పరిటాల లక్ష్మణస్వామి ,సిరిసాని బాబు, వేముల మాధవరావు ,బల్లి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సారు.. నా గోడు వినండి

**మూడు ఎకరాల పొలం మునిగిపోయిందని రైతు ఆవేదన**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన మురిగందుల వెంకన్న ఈ సీజన్లో కష్టపడి మూడు ఎకరాలు వరి పైరు నాటు పెట్టారు. అకాల కుంభవృష్టితో, రుద్రమ్మ చెరువు ఉగ్రరూపం దాల్చడంతో, వరద ప్రవాహానికి మూడు ఎకరాలు పూర్తిగా కొట్టుకుపోయి నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 60 వేలకు పైగా నష్టం జరిగినట్లు తెలిపారు. తక్షణమే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేద రైతుల ప్రయోజనాల దృష్ట్యా, జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో పరిశీలించి, పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అకాల వర్షంతో గ్రామాల్లో చెరువులు, కుంటలు పొంగిపొర్లి, వందల ఎకరాల్లో రైతులు పంటలు నష్టపోయినట్లు రైతులు పేర్కొంటున్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలోని సిసిడి ఫంక్షనల్ ఆవరణలో గురువారం నాడు దుర్గి గ్రామం మాజీ ఎంపీటీసీ డాక్టర్ నారాయణ కుమారుడు వంశీకృష్ణ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే ,ఏనుగు రవీందర్ రెడ్డి. ఆయన వెంట ఏనుగు రవీందర్ రెడ్డి సైన్యం ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, ఉన్నారు.

## బాన్సువాడలో మహిళ బ్లూ కోట్స్ ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడలో మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారి సమస్యలపై తక్షణమే స్పందించేందుకు ఎస్పీ ఆదేశాలతో స్థానిక సీఐ మార్గదర్శకంలో ఈ విభాగం పని చేస్తుంది. గృహ హింస, వేధింపులు, వంటి ఆపదలో ఉన్న మహిళలకు, విద్యార్థినిలకు 100 కి డయల్ చేసి ఈ విభాగం సేవలను తక్షణమే పొందవచ్చు. మహిళలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సీఐ అశోక్ కోరారు.

## పాఠశాలకు చేయూత అందించిన పూర్వ విద్యార్థులు

**1990- 91 పూర్వ విద్యార్థుల విశేష కృషి**

**దాశరథి అగ్ని ధార కళావేదిక ప్రారంభం**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



చిన్న గూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 90- 91 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 80 వేల రూపాయలు జమ తీసుకొని దాశరథి అగ్ని ధార కళావేదికను పాఠశాల యందు నిర్మించుకున్నారు. ఇదే బ్యాచ్ లో చదువుకున్న ఎన్నారై జయ్యారం గ్రామానికి చెందిన వీరన్న సహాయం అందించారు. ఈ వేదిక ప్రారంభోత్సవానికి స్థానిక తహసిల్దార్, ఎంపీడీవో యాకయ్య ప్రారంభోత్సవానికి పద్ధతులుగా విచ్చేసి సభా వేదికను ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తులు మాట్లాడుతూ చిన్న గూడూరు గ్రామం కవులు, రచయితలు కళాకారులకు, మేధావులకు, రాజకీయ వ్యక్తులను పురిడోసుకున్న గ్రామం అని ఉన్నారు. తాము చదువుకున్న పాఠశాలకు విద్యార్థులు ఖర్చులు భరించి కళా వేదికను ప్రారంభించడం గొప్ప విషయం అన్నారు. పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావలసిన ఆవశ్యకతను తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్, విద్యార్థులు జక్కి నాగేష్, మీర్జా మునవర్ బేగ్, కోణం శ్రీను, వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పంద్రాగస్టు కానుకగా విద్యార్థులకు క్రీడా దుస్తులు

- **65 మందికి క్రీడా దుస్తుల పంపిణీ**
- **విద్యార్థులు క్రీడల్లో రాణించాలి**
- **జెడ్పిహెచ్ఎస్ లక్ష్మీదేవి పేట ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్**

టైమ్స్ ఆఫ్ వార్త-ములుగు జిల్లా ప్రతినిధి



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మీదేవిపేటలో పత్రిభా ప్రోత్సాహానికి అంకితమైన ప్రధానోపాధ్యాయులు శ్రీ ఇనిగాల చంద్రశేఖర్ గెజిటెడ్ హెడ్మాస్టర్ స్వయంగా ముందుకు వచ్చి సుమారు రూ.30 వేల విలువ గల క్రీడా దుస్తులను 65 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. పండుగ వాతావరణంలో పంద్రాగస్టు జరుపుకోవాలని, విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తూ విద్యార్థులు నూతనోత్సాహంతో ముందుకు సాగాలని, లక్ష్మీదేవిపేట పాఠశాల గతంలో కబడ్డీ ఆటలో అనేక రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులను అందించిన ఘనతను గుర్తు చేసుకుంటూ విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించాలని, క్రీడలలోనూ, విద్యలోనూ రాణించి గ్రామానికి మంచి పేరుతెచ్చేలా ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు ఈ దాతృత్వంపై ఆనందం వ్యక్తం చేస్తూ మాకు ఇచ్చిన కానుక అమూల్యమని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బండి సురేష్, పద్మ మేడమ్, శ్రీనివాస్, సుధాకర్, రామకృష్ణ, కొండ్లె కృష్ణమూర్తి, వ్యాయామ ఉపాధ్యాయురాలు దీప్తి మేడమ్, స్వర్ణలత మేడమ్, కొత్తపల్లి ఆనందం, ప్రమీల తదితరులు పాల్గొని ప్రధానోపాధ్యాయుల దాతృత్వాన్ని అభినందించారు.

టైమ్స్ ఆఫ్ వార్త
since 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# రానున్న 24 గంటలు అత్యంత కీలకం

**రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



వచ్చే 3 రోజులలో రానున్న 24 గంటలు అత్యంత కీలకమని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులతో వర్ష పరిస్థితులలో చేపట్టవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, వాతావరణ సూచన మేరకు వచ్చే 3 రోజులలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురువనున్న నేపథ్యంలో రానున్న 24 గంటలు అత్యంత కీలకమైన సమయమని, ప్రజల రక్షణ దిశగా అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా లోతట్టు, వరద ప్రభావితం ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం ఏర్పాటు చేయాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న భవనాలలో నివసించే వారిని వెంటనే తరలించాలని, వాగులు, నదులు ఉదృతంగా ప్రవహించే సమయంలో ప్రజలను, వాహన దారులను అటువైపుగా వెళ్లకుండా అడ్డుకొని సిబ్బందితో పహారా ఉండాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని, రహదారులు, కల్వర్టులు దెబ్బతింటే ఆ ప్రాంతంలో ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని, వైద్య సిబ్బంది వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం జరగకుండా జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలు నేపథ్యంలో సహాయ చర్యల నిమిత్తం ప్రతి జిల్లాకు కోటి రూపాయల నిధులు విడుదల చేయడం జరిగిందని, ఉమ్మడి జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులలో ఉన్న అధికారులు, సిబ్బందిని సెలవులు రద్దు చేసి, వెనక్కు పిలిపించాలని, రైల్వే లైన్లు లో లెవెల్ వంతెనలు, కాజ్ వే లు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, వర్షం నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, లో లెవెల్ వంతెనల వద్ద పోలీసు సిబ్బందిని నియమించి, బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజారక్షణ దిశగా చర్యలు తీసుకుంటున్నామని, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మంగళవారం రాత్రి జిల్లాలోని భీమిని, కన్నెపల్లి, తాండూర్, బెల్లంపల్లి మండలాలలో కురిసిన భారీ వర్షాల కారణంగా వాగులు, ఒర్రెలు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో 5 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. రైల్వే అండర్ పాస్ పూర్తిగా నీళ్లతో నిండడం వల్ల భారీ కేడ్లు ఏర్పాటు చేసి, బందోబస్తు చర్యలు చేపట్టడం జరిగిందని, జన్నారం లోని నీటి కుంట గండి పడటంతో పునరుద్ధరణ చేయడం జరుగుతుందని వివరించారు. జిల్లాలోని ప్రజల ప్రాణ, పశు నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల తక్షణ సహాయం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని తెలిపారు. వర్షాల కారణంగా పంట నష్టానికి నిబంధనల ప్రకారం రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్డిఆర్ఎఫ్ బృందాలు, రక్షణ పరికరాలతో తక్షణ సహాయం కోసం సిద్ధంగా ఉన్నామని తెలిపారు. లో లెవెల్ కాజ్ వేల వద్ద ప్రజలు వెళ్లకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా యంత్రాంగం రాబోవు మూడు రోజులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి అప్రమత్తత చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఏ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇసుక లారీల నియంత్రణ లేకపోవడంతోనే కుంగిన బ్రిడ్జి..

**బ్రిడ్జి కూలడానికి ప్రధాన కారణం ఇసుక దందానే : బడే నాగజ్యోతి**

టైమ్స్ ఆఫ్ వార్త-ములుగు జిల్లా ప్రతినిధి



ములుగు జిల్లా జెడి మల్లంపల్లి మండలంలోని కెనాల్ దగ్గర కుంగిన బ్రిడ్జిని గురువారం పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి, బ్రిడ్జి కూలడానికి అధికలోడుతో నడిచే ఇసుక లారీలు, నిర్లక్ష్యపూరిత ఇసుక దందా ప్రధాన కారణమని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇసుక లారీల నియంత్రణలో అధికారులు విఫలమవడంతో రోజువారీ వేలకొద్దీ లారీలు నిర్బంధం లేకుండా ఇసుకను తరలిస్తున్నాయని, దాని ప్రభావం రహదారులపై, వంతెనలపై తీవ్రంగా పడుతోందని అన్నారు. మంగపేట నుండి జెడి మల్లంపల్లి వరకు రోడ్లు గుంతల మయంగా మారి రహదారి ప్రమాదాలు పెరిగినా, అధికారుల నిర్లక్ష్యం కొనసాగుతుందనడం దురదృష్టకరమని ఆమె విమర్శించారు. బ్రిడ్జి కూలిపోవడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యమూ ఉన్నట్లు పేర్కొంటూ, రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని, వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల కోసం కిలోమీటర్ల కొద్దీ అదనపు ప్రయాణం చేయాల్సి వస్తోందని బడే నాగజ్యోతి ఆవేదన వ్యక్తం చేశారు. డి.ఎం.ఎఫ్.టి. నిధులు ఉన్నప్పటికీ రోడ్డు మరమ్మత్తుల కోసం వాటిని వినియోగించకపోవడం అంగీకారయోగ్యం కాదని ఆమె అన్నారు. తక్షణమే రహదారులను, వంతెనను పునరుద్ధరించాలని అధికారులను పత్రికా వేదికగా కోరారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి బిక్షపతి, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, మాజీ ఎంపీటీసీలు పోరిక విజయరామ్ నాయక్, ఈసం రామ్మూర్తి, రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, మాధురి రామయ్య, ఇరుప విజయ, ఆరేపల్లి కిషన్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి పేటలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

- స్వేచ్ఛకు ప్రతీక త్రివర్ణ పతాకం
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్య జవహర్లాల్

టైమ్స్ ఆఫ్ వార్త – ములుగు జిల్లా ప్రతినిధి :




వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేటలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పైడాకుల మల్లేశ్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు భుక్య జవహర్ లాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ర్యాలీకి పాఠశాల విద్యార్థులు, యువత, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా హాజరై దేశభక్తి నినాదాలతో జాతీయ జెండాలను పట్టుకొని తిరంగా ర్యాలీ ప్రదర్శన చేశారు. ర్యాలీ అనంతరం గ్రామ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద శుభ్రపరిచే కార్యక్రమం, పుష్పమాల అర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి భూక్య జవహర్ లాల్ మాట్లాడుతూ "జాతీయ పతాకం మన గౌరవం, మన స్వేచ్ఛకు ప్రతీక. మన త్రివర్ణ పతాకం కేవలం ఒక జెండా కాదు, ఇది మన త్యాగాలు, ఐక్యత, గర్వానికి ప్రతిరూపం. స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను అర్పించి మనకు స్వాతంత్ర్యం తెచ్చారు. వారి కలలను సాకారం చేయడం మన బాధ్యత. ఆపరేషన్ సింధూర్ ద్వారా మన సైనికుల విజయం భారతీయులు చిరకాలం గుర్తుండి పోయే విధంగా రాబోవు తరాలకు సైతం ఆపరేషన్ సింధూర్ తెలియజేయాలని, ప్రతి ఇంటి మీద జాతీయ పతాకం ఎగురవేయడం ద్వారా మన దేశభక్తిని, ఐక్యతను ప్రపంచానికి చూపుదాం. పతాక గౌరవం కాపాడటం ప్రతి పౌరుడి కర్తవ్యం" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవింద్రాచారి, జిల్లా హర్ ఘర్ తిరంగా కన్వీనర్ నగరపు రమేశ్, సీనియర్ నాయకులు కారుపోతుల యాదగిరి గౌడ్ ఎస్టీ మోర్చా ప్రదాన కార్యదర్శి కొత్త సురేందర్, సీనియర్ నాయకులు,జిల్లా అధికార ప్రతినిధి సూర్య దేవర విశ్వనాథ్, రవి రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ రెడ్డి శ్రీనివాస్, కారుపోతుల దేవేందర్, నాగేశ్వరరావు,ధరంసింగ్,కాసర్ల సురేశ్,సంతోష్,రామగిరి శ్రీనివాస్, మమన్,శ్రీధర్,సోనాసింగ్,శరత్, గిరిబాబు, శివకుమార్, నరేష్ తదితర దేశ భక్తులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన తెదేపామండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ



టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

మండల పరిధిలోని పెద్ద బీరవల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు పంది వెంకట్రావు కుమారుడు పంది గోపి –నందిని ల వివాహ సందర్భంగా గురువారం తెలుగుదేశం మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, సీనియర్ నాయకులు రావూరి మంగయ్య తో కలిసి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# అవినీతి రహిత సమాజం కోసం కృషి చేద్దాం

**ప్రతి పౌరుడి బాధ్యతగా ముందుకు రావాలి**

**ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా అధ్యక్షుడు పేట్టెం రాజు పిలుపు**

టైమ్స్ ఆఫ్ వార్త-ములుగు జిల్లా ప్రతినిధి





సమాజంలో రోజురోజుకు అవినీతి, అక్రమాలు పెరిగిపోతున్న నేపథ్యంలో, ప్రతి పౌరుడు బాధ్యతగా అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) ములుగు జిల్లా అధ్యక్షుడు పేట్టెం రాజు పిలుపునిచ్చారు. వెంకటాపురం మండల అధ్యక్షుడు జయరాయుడు ఆధ్వర్యంలో జరిగిన విస్తృత సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పేట్టెం రాజు మాట్లాడుతూ, జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నేషనల్ జనరల్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య నాయకత్వంలో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా బలమైన లీగల్ ప్రొసీజర్, ప్రోటోకాల్ సిస్టంతో తమ సంస్థ ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కా రమే తమ ప్రధాన ధ్యేయమని, రాజ్యాంగ చట్టాలను అనుసరించి బలమైన ప్రజా వేదికను నిర్మిం చడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అవినీతి, అక్రమాలకు తావులేని సమాజ నిర్మాణంలో విద్యావంతులు, మేధావులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు గోగులమూడి హరికృష్ణ మాట్లాడుతూ, "మా సంస్థ పెన్ను, పేపర్ ద్వారానే సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎప్పటికప్పుడు అధికార దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తోంది" అని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంక టేశ్వర్లు మాట్లాడుతూ "సమాజ సేవలో నిస్వార్థంగా పనిచేయాలనుకునే వారికి మా సంస్థ సరైన వేదిక. క్రియాశీలకంగా పనిచేసే వారికి గుర్తింపు కార్డులు, భారత చట్టాలకు సంబంధించిన గైడ్ లెన్స్ త్వరలో అందజేస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గుర్రం సుభాషిని, మండల ఉపాధ్యక్షురాలు పద్మ, మండల నాయకులు, గ్రామ కమిటీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# సిపిఎస్ అంతం పిఆర్టియు పంతం

**ములుగు జిల్లా అధ్యక్షుడు వేం యాకూబ్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త, ములుగు జిల్లా ప్రతినిధి :

పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర శాఖ ఆదేశానుసారం సెప్టెంబర్ 1న ఇందిరా పార్కు వద్ద సిపిఎస్ వ్యతి రేకంగా నిర్వహించే మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ పి ఆర్ టి యు టి ఎస్ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఆవరణంలో చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పిఆర్‌టియుటిఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు వేం యాకూబ్ రెడ్డి, టీఎన్జీవో జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీ మేడి చైతన్య గారు మహాధర్నా పోస్టర్ను ఆవిష్కరించి సెప్టెంబర్ 1 న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర శాఖ నిర్వహించే మహాధర్నా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ ఎం ఓ మల్లారెడ్డి, ఎంఈఓ వజ్జ తిరుపతి ములుగు మండల అధ్యక్షులు సానికొమ్ము ముకుంద రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి శివప్రసాద్, వెంకటాపూర్ మండల అధ్యక్షుడు అడ్డిచెర్ల రాజయ్య, రాష్ట్ర బాధ్యులు చారి ,దేముద్దీన్ జిల్లా బాధ్యులు ప్రమీల, మల్లయ్య ములుగు మండల బాధ్యులు పూర్ణచందర్, ఎస్ టి ఓ సిబ్బంది, కలెక్టర్ ఆఫీస్ సిబ్బంది, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పంద్రాగస్టు జాతీయ అవార్డుకి ఎంపికైన ములుగు లీడింగ్ ఫైర్ మెన్ నగేష్



టైమ్స్ ఆఫ్ వార్త, ములుగు జిల్లా ప్రతినిధి :

79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ములుగు లీడింగ్ ఫైర్ మెన్ నగేష్ భారత దేశ ప్రభుత్వం తరపున తెలంగాణ రాష్ట్రం నుండి అవార్డు ఎంపికయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవం-2025 సందర్భంగా భారతదేశ ప్రభుత్వం తరపున, తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక శాఖ నుండి నలుగురు సభ్యులు ఎంపిక చేయబడ్డారు. వారిలో మన ములుగు ఫైర్ స్టేషన్‌కు చెందిన లీడింగ్ ఫైర్‌మన్ టి. నాగేష్‌కి ఈ గౌరవం లభించింది. ఆయన తన సర్వీసులో ఇప్పటివరకు అందించిన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయనకు అవార్డు ఇచ్చి సత్కరించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అన్నదాతకు అండగా సృజన ఫర్టిలైజర్

**రైతాంగానికి నిస్వార్థ సేవలందిస్తున్న యజమాని దుబాసి చంద్రమౌళి**

టైమ్స్ ఆఫ్ వార్త – ములుగు జిల్లా ప్రతినిధి




ములుగు జిల్లా మల్లంపల్లి మండలం రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన సృజన ఫర్టిలైజర్ యజమాని దుబాసి చంద్రమౌళి రైతాంగానికి నిస్వార్థ సేవలు అందిస్తున్నారు. గ్రామం చుట్టుపక్కల సుమారు 12 గ్రామాల రైతులకు పత్తి, మిర్చి, వరి సాగు, విత్తనాల సేకరణ, పంటలకు వచ్చే తెగుళ్లపై సూచనలు ఇస్తూ రైతుల అభివృద్ధికి తోడ్పడుతున్నారు. ములుగు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ డీలర్లకు ఇస్తున్న శిక్షణను వినియోగించుకొని ఆయన రైతులకు సమయానుకూలమైన సలహాలు అందిస్తున్నట్లు తెలిసింది. ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయిస్తూ రైతుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్న చంద్రమౌళి సేవలు స్థానిక రైతుల్లో విశ్వాసాన్ని కలిగించాయి. రామచంద్రాపూర్ పరిసరాల్లో సృజన ఫర్టిలైజర్ పేరు తెలియని రైతు ఉండరనడం అతిశయోక్తి కాదని గ్రామస్థులు చెబుతున్నారు. రైతాంగానికి అండగా నిలుస్తూ తన వ్యాపారాన్ని సేవగా మలిచిన చంద్రమౌళిని జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి, మండల వ్యవసాయ అధికారులు అభినందించారు.

# విద్యుత్ షాక్‌తో పంచాయతీ కార్మికుడు మృతి

చేర్యాల: ప్రమాదవశాస్తూ విద్యుత్తు షాక్ తో గ్రామపంచాయతీ కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలోని వేచరేణి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎండి మోహిన్ పాషా (32) గ్రామపంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఆగస్టు 15 (పంద్రాగస్టు) వేడుకలో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ కోసం జెండా వైపు ఇనుప చక్రం శుభ్రం చేస్తున్న క్రమంలో పైపు 11 కెవి విద్యుత్ వైర్లకు తగలడంతో అక్కడికక్కడే కరెంట్ షాక్ తో మృతి చెందాడని తెలిపారు. ఎల్లప్పుడూ గ్రామ పంచాయతీ పనులలో చురుకుగా ఉండే వ్యక్తి అకస్మాత్తుగా మరణించడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతునికి ఒక కొడుకు ,ఇద్దరు కూతుర్లు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
15-08-2025
6

# భారీ వర్షాల వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు

## మంత్రులు పొంగులేటి, తుమ్మల

## సీ.ఎస్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు ఆయా జిల్లాల కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్ లు, ఎస్పీలతో వరద పరిస్థితులపై సమీక్ష జరిపారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా అన్ని జిల్లాలకు ప్రత్యేకంగా కోటి రూపాయల చొప్పున నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అవసరమైన చోట ఈ నిధులను వెచ్చించాలని, ఇంకనూ అవసరమైతే నిధులు కేటాయిస్తామని, నిధుల సమస్య ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ, మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్చలు తీసుకోవాలన్నారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు.

### సెలవులను రద్దు చేసి వెనక్కి పంపించాలి

సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. వర్షాలకు విద్యుత్ వైర్లు తెగిపోయినట్లైతే తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని, రోడ్లు తెగిపోయిన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా ట్రాఫిక్ అంతరాయం లేకుండా, సాధారణ జన జీవనానికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ భారీ వర్ష పరిస్థితిని సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సూచించారు.




### సగటున 23 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.. కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

ఈ సందర్భంగా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ., జిల్లాలో సాధారణ స్థాయిలోనే వర్షాలు కురుస్తున్నాయని, గురువారం ఉదయం సగటున 23 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని మంత్రులు, సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, అయినప్పటికీ రానున్న 48 గంటల పాటు భారీ వర్ష సూచన దృష్ట్యా అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశామని, ఎలాంటి పరిస్థితి తలెత్తిన సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది సన్నద్ధమై ఉన్నారని తెలిపారు. ఇప్పటికే అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేశామని, అందరూ కార్యస్తానాలలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలోని శ్రీరాంసాగర్ రిజార్వాయర్ కు కూడా తక్కువగానే ఇన్ ఫ్లో వస్తోందని, 80.5 టీఎంసీ ల పూర్తి సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టులో గురువారం నాటికి 45 టీ.ఎం.సీల వరకు నీరు నిలువ ఉందని, పరీవాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామని, ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని సమీక్షిస్తున్నామని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని, శిథిలావస్థకు చేరిన ఇళ్ళలో ఉంటున్న వారిని ఖాళీ చేయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం యావత్తు అప్రమత్తంగా ఉందని ప్రజలకు పూర్తి భరోసా కల్పిస్తున్నామని అన్నారు. ఎస్.డీ.ఆర్.ఎఫ్ సిబ్బంది 100 మంది అందుబాటులో ఉన్నారని అన్నారు. వీరితో పాటు శిక్షణ పొందిన మరో 20 మందితో కూడిన పోలీస్, ఫైర్ సిబ్బంది ఉన్నారని, ఒక బృందాన్ని మెదక్ జిల్లాలో సహాయక చర్యల కోసం పంపించామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్సులో పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ రావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బుచ్చిబాబు క్రికెట్ టోర్నీకి అనికేత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



బుచ్చిబాబు ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్ కు నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన జి. అనికేత్ రెడ్డి ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన ఎంపికల్లో అనికేత్ రెడ్డి తనదైన శైలిలో మెరుగైన ప్రతిభను ప్రదర్శించాడు. దీంతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సీనియర్ సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఎంపికల్లో అనికేత్ రెడ్డిని ఎంపిక చేశారు. ఇందులో 15 మందిని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఎంపిక చేయగా అనికేత్ రెడ్డికి చోటు దక్కడం విశేషం. ఎంపికైన ఈ జట్టు ఈనెల 18న చెన్నైలో జరిగే ప్రతిష్టాత్మక బుచ్చిబాబు ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్లో ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జి. చంద్రసేన్ రెడ్డి, ఎం. వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, సురేష్ బాబు తదితరులు అనికేత్ ను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయవాడలోని కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మేనల్లుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు అక్కడి ప్రత్యేక అమ్మవారు కనకదుర్గ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఆయనతో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నూడ చైర్మన్ కేశ వేణు, వ్యవసాయ కమిషన్ మెంబర్ గడుగు గంగాధర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రత్నాకర్, ఆర్మూర్, శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకున్నారు.



# హున్సా పాఠశాలలో మరుగు దొడ్లు ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



సాలురా మండలం హున్సాగ్రామ ప్రభుత్వ పాఠశాలలో నూతన మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మరుగు దొడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారు. ఎనిమిది లక్షల వ్యయంతో వీటిని నిర్మించారు.అదే విధంగా మండలంలోని మందర్న గ్రామంలో అంగన్వాడి కేంద్ర భవనానికి భూమి పూజ చేశారు.హున్సా ప్రభుత్వ పాఠశాలలో 15 ఆగస్టు సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ ఆచన్ పల్లి వారి ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులు శ్రావణి,శాలిని, గగనశ్రీ లకు బహుమతులు అందజేశారు.మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, సొసైటీ చైర్మన్ మంధర్నా రవి,మండల నాయకులు గంగా శంకర్, నాగేశ్వర రావు,నరేందర్ రెడ్డి ,వసంత రెడ్డి ,ఎంపీడీఓ శ్రీనివాస్,లైన్స్ క్లబ్ ప్రతి నిధులు చక్రవర్తి, శ్రీనివాసరాజు, సత్యనారాయణ, ఆదినారాయణ, ఇల్తెపు శంకర్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమ ,గోవర్ధన్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ మండలం నాగన్పల్లిలో గురువారం మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం మహాలక్ష్మి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బేగరి సాయిరెడ్డి, ఉపాధ్యక్షులు డొక్క గంగాధర్, ప్రధాన కార్యదర్శి మంత్రి రవి, సభ్యులు కొండపల్లి శంకర్, మంత్రి సాయిలు, మంత్రి నరేష్, బేగరి కార్తీక్, బేగరి మధు, కొండపల్లి నరేష్, గంధం చిన్న గంగాధర్, మచ్కూరి సురేష్, మచ్కూరి విఠల్, విగ్రహదాత ఇంద్రషేనా రెడ్డి, ఆలయ అభివృద్ధి దాతలు హత్కరి హనుమంతు, బోల్లేపల్లి శ్రీకాంత్, పంతులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# సార్వజనిక్ అధ్యక్షుడిగా మాసుల శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా మాసుల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. గురువారం బోధన్ పట్టణంలోని ఏక చక్రేశ్వర ఆలయ ప్రాంగణంలో సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీని ఎన్నికలు నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా ఉద్మీర్ సందీప్, కోశాధికారిగా నంద్యాల శ్యామ్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి ట్రస్ట్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంజనీరింగ్ కళాశాలను నిర్వీర్యం చేయడానికే హాస్టల్ సౌకర్యం కల్పించటం లేదు

## పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్

## విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ వీసీ దిష్టిబొమ్మ దహనం

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / డిచ్పల్లి



తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల కు హాస్టల్ సౌకర్యం కల్పించకపోవడాన్ని నిరసిస్తూ పిడిఎస్ యూ ఆధ్వర్యంలో యూనివర్సిటీ వీసీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ మొదటి నుంచి తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు వీసీ అడ్డుపడుతున్నాడని, మూడో కౌన్సిలింగ్ లో సీటు వచ్చిన ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎందుకు హాస్టల్ సౌకర్యం ఇవ్వడం లేదన్నారు. హాస్టల్ సౌకర్యం లేకపోతే విద్యార్థులు ముఖ్యంగా అమ్మాయిలు ఇంజనీరింగ్ కోర్సులలో జాయిన్ కాలేరని అన్నారు. రెండో పీజీ చేస్తున్న కొందరు విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం ఇస్తున్నారు కానీ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. యూనివర్సిటీ క్యాంపస్లో 200 రూమ్స్ కెపాసిటీతో రెండు బాయ్స్ హాస్టల్స్,100 రూమ్ల ఒక గర్ల్స్ హాస్టల్ ఉన్నాయని, నూతన గర్ల్స్ హాస్టల్ నిర్మించేవరకు ఇంజి నీరింగ్ కళాశాల విద్యార్థులకు హాస్టల్ సర్దుబాటు చేయా లన్నారు. పూర్తిస్థాయిలో సీట్లు నిండక పోతే కొత్త కోర్సులు గాని ఇంజనీరింగ్ కళాశాల ఎత్తి చేసే అవకాశాలు ఉంటాయన్నారు. వీసీ నిర్లక్ష్యం వల్లే రెండో కౌన్సిలింగ్లో కోర్సులు పెట్ట లేదని, నిజామాబాద్ లో వీసీ దగ్గరి బంధువులు ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంలో పనిచేస్తున్నారని, ఆ ప్రైవేటు కాలేజీ మెప్పు కోసం ఇదంతా చేస్తున్నారని ఆరోపించారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించకపోతే ఆందోళన కార్యక్రమాలు తప్పవని హెచ్చరించారు. మిగిలిన సీట్లకు తక్షణ ప్రవేశాల ద్వారా భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ పిడిఎస్యూ నాయకులు ప్రిన్స్, దేవిక, అక్షయ్, రాకేష్, గౌతం రాజ్, బిందు, ఆకాష్, మధు, రాజేందర్, విజయ్, తరుణ్, భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జెడబ్ల్యూహెచ్ ఆర్‌సి మండలఅధ్యక్షులుగా చామంతుల శ్రీనివాస్



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

సోషల్ జస్టిస్ ఫర్ వర్ల్డ్ హ్యూమన్ రైట్స్ మాక్లూర్ మండల చైర్మెంగా గుంజలి గ్రామానికి చెందిన చామంతుల శ్రీనివాస్ గురువారం ఎన్నికయ్యారు. హైదరాబాద్లో కింగ్ కోటి సాధికార భవన్ లో జరిగిన,ప్రపంచం మానవ హక్కుల మండలి సమావేశంలో,ఈ సంస్థ జాతీయచైర్మెన్ కొప్పుల విజయ్ కుమార్ నియామక పత్రం అందించారని శ్రీనివాస్ తెలిపారు.

# పంద్రాగస్టు వేడుకకు ముస్తాబైన పోలీస్ పరేడ్ గ్రౌండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ ఎస్. నిరంజన్ ముఖ్య అతిథిగా విచ్చేసి శుక్రవారం ఉదయం 9.30 గంటలకు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. పంద్రాగస్టు వేడుకకు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు విచ్చేయనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఇదివరకే నిర్వహించిన సమీక్షలో అధికారులకు బాధ్యతలు పురమాయించారు. వేదిక, ఎగ్జిబిషన్ స్టాల్స్, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర ఏర్పాట్ల గురించి పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో ఐ.డీ.ఓ.సీలో సమావేశం నిర్వహించి కీలక సూచనలు చేశారు. ఈ మేరకు సంబంధిత అధికారులు పోలీస్ పరేడ్ మైదానంలో విస్తృత ఏర్పాట్లు చేశారు.

# మహనీయుల స్ఫూర్తి భావితరాలకు ఎంతో అవసరం

## చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

## అర్గుల్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ రూరల్



నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం జక్రాన్ పల్లి మండలం అర్గుల్ గ్రామంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆవిష్కరించారు. అలాగే గ్రామంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. చాకలి ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణ అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చాకలి ఐలమ్మ విగ్రహం పెట్టడం ఎంతో సంతోషం ఉందని, తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ కృషిని కొనియాడారు. మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం వల్ల భావితరాలకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. అర్గుల్ గ్రామంలో ఎంతోమంది మేధావులు ఉన్నారని, ఈ ప్రాంతం రాజకీయంగా ఎంతో ముందుందన్నారు. రజక సంఘ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని, విగ్రహం ఏర్పాటుకు కృషిచేసిన రజక సంఘం వారికి అభినందనలు తెలిపారు. బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం ఇస్తుందని, కేంద్రం మాత్రం బీసీల పట్ల వ్యతిరేకంగా ఉందని అన్నారు. బీసీల కోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయడం జరిగిందని గుర్తు చేశారు. అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కొరకు బిల్లు ఆమోదించామని, గవర్నర్ ఆమోదించిన తర్వాత కేంద్రానికి పంపితే కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో బిల్లును ప్రవేశపెట్టి, రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తే కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, సన్న బియ్యం, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రతి ఒక్క మహిళ కాంగ్రెస్ ఇటువంటి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందో తెలుసుకోవాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రైతుల ను రాజు చేశారని, రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మేలు చేస్తుందని అన్నారు. రైతుల కోసం రైతు భరోసా, బోనస్, పంట రుణమాఫీ వంటి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. అర్గుల్లో ఎస్సీ వాడకు 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు కోసం శంకుస్థాపన చేశారు. ప్రాథమిక సహకార సంఘం గోదాం నిర్మాణం కోసం 20 లక్షల నిధులతో శంకుస్థాపన చేశామని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య సెంటర్ భవనం నిర్మాణం కొరకు 20 లక్షల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేయడం జరిగిందని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి ఇప్పటివరకు అర్గుల్ గ్రామానికి రూ.1,06,75,000 నిధుల ను కేటాయించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ ముని మనుమరాలు శ్వేత ఐలమ్మ, సభ అధ్యక్షులు నిమ్మగిరి విద్యా సాగర్, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గంగారెడ్డి, మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ ఐ సి బి ఎం ఎస్ చైర్మన్ సాయ రెడ్డి, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు గుపన్ పల్లి శంకర్, గ్రామ కమిటీ సభ్యుడు రజక సుదర్శన్, రజక సంఘ సభ్యులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# శరవేగంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపు ప్రక్రియ

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి**

**కలెక్టర్ ఆదేశాల మేరకు 2బీ.హెచ్.కె సముదాయాలను పరిశీలించిన అధికారులు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



జిల్లాలో రెండు పడక గదుల (డబుల్ బెడ్ రూమ్) ఇళ్ళను అర్హులైన లబ్దిదారులకు కేటాయించేలా శరవేగంగా ప్రక్రియ చేపడుతున్నామని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత శాఖల అధికారులు గురువారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ సదుపాయాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ పవన్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, రోడ్లు భవనాల శాఖ డీ.ఈ రంజిత్, హౌసింగ్ అధికారి నివర్తి తదితరులు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి ఆనుకుని నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ సముదాయాన్ని సందర్శించారు. అందుబాటులో ఉన్న వసతులు, సదుపాయాలను పరిశీలించి, స్థానికంగా నెలకొని ఉన్న స్థితిగతులను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఐ.డీ.ఓ.సీ పక్కన, నాగారం ప్రాంతాలలో గల 900 డబుల్ బెడ్ రూమ్ లను లబ్దిదారులకు కేటాయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా అర్హులను గుర్తించి ఆమోదం నిమిత్తం జిల్లా ఇంచార్జి మంత్రికి లబ్దిదారుల జాబితా పంపుతామన్నారు. కాగా, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ సముదాయాలలో రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతుల కల్పనకు కూడా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపు విషయమై ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు అందాయని, సాధ్యమైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

# హర్ ఘర్ తిరంగా ర్యాలీ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు, 'హర్ ఘర్ తిరంగా' ప్రచారంలో భాగంగా ఎడపల్లి మండలంలో భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఎడపల్లి మండల బీజేవైఎం అధ్యక్షుడు మోత్రా సాయి నేతృత్వంలో ఈర్యాలీని ఉత్సాహంగా నిర్వహించారు. శివాజీ చౌక్ నుంచి మంగల్ పహాడ్ రోడ్డు వరకు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో జాతీయ జెండాలను చేతబూని ముందుకు సాగారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హర్ ఘర్ తిరంగా జిల్లా కో-కన్వీనర్ కందగట్ల రాంచందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతోందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ నెల 15న తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని ఆయన కోరారు.ఈ ర్యాలీలో మండల ఉపాధ్యక్షుడు బట్టు రాజు,కార్యదర్శి రాకేష్, శక్తి కేంద్ర ఇన్చార్జ్ సాయి చంద్ర, బూత్ అధ్యక్షులు సుధాకర్, కంజరి ప్రదీప్, అరుణ్, వేణు, శివచైతన్య, ద్యాకం సాయిలు,ప్యాట గంగాధర్, నిషాంత్ యాదవ్ సహా పలువురు నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆసుపత్రుల పనితీరును మరింతగా మెరుగుపర్చాలి

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్




ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు మరింతగా మెరుగుపడాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. వైద్య విధాన పరిషత్ పరిధిలో కొనసాతున్న జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై కలెక్టర్ గురువారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్ష జరిపారు. బోధన్ పట్టణంలోని జిల్లా ఆసుపత్రితో పాటు ఆర్మూర్, భీంగల్, ధర్పల్లి ఏరియా ఆసుపత్రులు, డిచ్పల్లి, వర్ని, మోర్తాడ్, కమ్మర్పల్లి, నవీపేట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో వైద్యులు, సిబ్బంది ఖాళీలు, వాటి భర్తీకి చేపట్టిన చర్యల గురించి జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డీ.సీ.హెచ్.ఎస్ డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ ను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఖాళీల భర్తీ కోసం ఉన్నతాధికారులకు పంపిన ప్రతిపాదనలను పరిశీలించారు. రెగ్యులర్, కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఆయా ఆసుపత్రులలో కొనసాగుతున్న సివిల్ సర్జన్ లు, డిప్యూటీ సివిల్ సర్జన్ లు, సివిల్ అసిస్టెంట్ సర్జన్ ల గురించి, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఇన్ పేషంట్, అవుట్ పేషంట్ సేవలు, శస్త్ర చికిత్సలు, డయాలసిస్ తదితర విభాగాల పనితీరును సమీక్షించారు. రెగ్యులర్ పోస్టుల నియామకం జరిగేంత వరకు తాత్కాలికంగా కాంట్రాక్ట్ ప్రాతిపదికన వైద్యుల నియామకానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకాన్ని పెంపొందించాలన్నారు. వర్ని, ధర్పల్లి తదితర ప్రాంతాల్లో నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రుల భవన నిర్మాణాల పనులు వేగంగా , నాణ్యతతో జరిగేలా పర్య వేక్షణ చేయాలని సూచించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, ఆయా ఆసుపత్రుల వైద్యాధికారులు, ఇంజినీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా స్థాయి మహిళా పురుషుల బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17న ఆదివారం ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లా స్థాయి మహిళా పురుషుల బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా సంఘం అధ్యక్షుడు మానస గణేష్, ప్రధాన కార్యదర్శి బీ. శ్యామ్, కామారెడ్డి జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు గోలేటి, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నిర్వహించే 71వ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ కు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు.

# పరిగి మండలంలో భూ ప్రకంపనలు..

**పరిగి:** వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలోని పలు గ్రామాలలో గురువారం తెల్లవారుజామున 4 గంటలకు స్వల్పంగా భూకంపం వచ్చింది. పరిగి మున్సిపల్ పరిధిలోని టీచర్స్ కాలనీ, న్యాత్‌నగర్, రంగాపూర్, బసిరెడ్డిపల్లి, సోమన్‌గుర్తి గ్రామాలలో మూడు నిమిషాల పాటు భూ ప్రకంపనలు వచ్చినట్లు స్థానికులు తెలిపారు. దీంతో జనాలు భయంతో ఇండ్ల నుంచి బయటికి పరుగులు తీశారు. పూడూరు మండంల సోమన్‌గుర్తి గ్రామంలో వీరన్న వాళల అన్న బుచ్చయ్య ఇల్లు కూలిపోయింది. భూ కంపం వచ్చినప్పుడు దడ దడ శబ్దం వచ్చిందని గ్రామస్థులు తెలిపారు. ఎవరికి ఏలాంటి ప్రాణ, ఆస్థినష్టం జరగలేదు. ఈ విషయం తెలుసుకున్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, ఆర్డీవో, తహాశీల్‌దార్, ఎంపిడిఓలు కలిసి బసిరెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించారు. స్థానికులతో భూకంపం వచ్చిన విషయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల పగుళ్లు, ఇతర నష్టం జరిగితే వెంటనే గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఏలాంటి భయాలకు గురి కావద్దని తెలిపారు. ఈ విషయంపై సైంటీస్ట్‌లతో మాట్లాడి తెలుసుకోవడం జరిగింది. వాళ్లు పరిశీలించి చెబుతారన్నారు. ఇది భూకంపం అయితే మళ్లి రావడం జరుగుతుందన్నారు. సిబ్బందిని అప్రమత్తం చేయడం జరిగింది. స్థానికులకు ఏలాంటి విషయాలు తెలిసిన మాకు చెప్పాలన్నారు. జిల్లాలో ఆగస్టు 17 వరకు ఎక్కవ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అందుకు జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అత్యవసరం అనుకుంటే తప్ప ఎవరూ బయటికి రావద్దని చెప్పారు. కురుస్తున్న వార్‌సల కారణంగా పర్యటక ప్రాంతాలలో బోటింగ్, ట్రెక్కింగ్‌లు నిలిపి వేయాడం జరిగిందన్నారు. పర్యటకులు ఎవరూ రావద్దని సూచించారు. వర్షాల వల్ల భారీగా ఎప్పొంగుతున్న పరిగి వాగును అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వాసుచద్ర, తహాశీల్‌దార్ వెంకటేశ్వరీ, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మురుగు కాలువల్లో యుద్ధప్రాతిపదికన పూడిక తొలగింపు పనులు

**క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పరిశీలించిన కలెక్టర్, సీ.పీ**

**వర్షపు జలాలు నిలువ ఉండకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశం**

**కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితి పరిశీలన**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లు, ఆయా నివాస ప్రాంతాలలో గల మురుగు కాలువల్లో వర్షపు జలాలు నిలువ ఉండకుండా పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి స్థాయిలో శుభ్రం చేయించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు కురిసినప్పుడు వర్షపు జలాలతో చెత్తాచెదారం మురుగు కాలువల్లోకి చేరి, పూడిక వల్ల ముందుకు వెళ్లే అవకాశం లేక నగరంలోని పలు ప్రాంతాలు జలమయంగా మారుతున్నాయని అన్నారు. గురువారం పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్యతో కలిసి కలెక్టర్ నగరంలోని పలు సమస్యాత్మక ప్రాంతాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. ముఖ్య కూడళ్లలో ప్రధాన రహదారులకు ఆనుకుని ఉన్న డ్రైనేజీల స్థితిగతులను పరిశీలించారు. ఖానాపూర్ సమీపంలోని డ్రైనేజీని, నిజామ్ కాలనీలోని డ్రైనేజీని, తీన్ కమాన్ నుండి ఐ.డీ.ఓ.సి వరకు గల డ్రైనేజీలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కొత్తగా అవసరమైన చోట మురుగు కాల్వల నిర్మాణాల కోసం ప్రతిపాదనలను పంపాలని మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో నగరంలోని ఏ ఒక్క ప్రాంతం కూడా జలమయంగా మారకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మురుగుకాలువల్లో పేరుకుపోయిన పూడికతో పాటు చెత్తా, చెదారం తొలగింపజేయాలని, ఎక్కడ కూడా వర్షపు నీరు నిలువ ఉండకుండా ముందుకు ప్రవహించేలా డ్రైన్లను శుభ్రం చేయించాలని కలెక్టర్ సూచించారు. భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున తక్షణమే జేసీబీలు పెట్టి, డీ-సిల్టింగ్ పనులను పూర్తి చేయించాలని అన్నారు. నూతనంగా నిర్మించనున్న డ్రైనేజీల పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి, సకాలంలో పూర్తి చేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ఇదివరకు వర్షాలు కురిసిన సమయాలలో వరద తాకిడికి గురైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. డ్రైన్లలోకి చేరే వర్షపు జలాలు పూడిక కారణంగా ఎక్కడికక్కడ నిలిచిపోవడం వల్లే పలు ప్రాంతాలు జలమయంగా మారుతున్నాయన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు పూడికతీత పనులను పక్కాగా జరిపించాలని అధికారులను ఆదేశించారు. నగర ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ ను కలెక్టర్, సీ.పీలు సందర్శించి, నిజామాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాలలో వర్షాల వల్ల నెలకొని ఉన్న తాజా పరిస్థితులను పరిశీలించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఈ.ఈ మురళీమోహన్ తదితరులు ఉన్నారు.

# నారాయణ స్కూల్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ నారాయణ స్కూల్ శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాంప్రదాయ మట్కి ఫోడ్ వేడుక జరిగింది. దీనిలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వెన్నతో నిండిన కుండను పగలగొట్టి, యువ కృష్ణుడి ఉల్లాసభరితమైన స్ఫూర్తిని తిరిగి సృష్టించారు. విద్యార్థులు అందమైన కృష్ణ నేపథ్య నృత్య ప్రదర్శనల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు. శ్రీ కృష్ణుడి జీవితంలోని కథలను వర్ణించారు. శ్రీ కృష్ణుడు, రాధను ప్రతిబింబించే ప్రకాశవంతమైన దుస్తులలో దుస్తులు ధరించారు. పండుగ దైవిక సారాంశం, ఆనందాన్ని సంగ్రహించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాటశాల ఏటీఎం శివాజీ, ప్రిన్సిపాల్ చందన మేడమ్, హెడ్ సంగీత మేడమ్, జెడ్ సి ఓ కల్పనా, అజీమా, రాకేష్, అకడమిక్ డీన్ అరుణ్, ఏ ఓ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ అక్షిత, తిరుమల తధితరులు పాల్గొన్నారు. విశ్వాసం, ధైర్యం, నీతి ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ ఆనందం, సంతృప్తి భావనతో వేడుక ముగిసింది. ఈ కార్యక్రమాన్ని చిరస్మరణీయమైనదిగా మార్చడంలో మా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఉత్సాహం, భాగస్వామ్యాన్ని ఏజీఎమ్ శివాజీ పాటిల్ అభినందించారు.

# జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించే విధంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆదేశానుసారం నిజామాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖిల్లా సమీపంలో గల రఘునాథా చెరువులో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించే చర్యల్లో భాగంగా సంబంధిత శాఖల సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. భారీ వర్షాల నేపథ్యంలో ఎటువంటి ప్రాణ నష్టం కలగకుండా ప్రజలను కాపాడడంలో సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండడంతో పాటు తగు చర్యలకు సిద్ధంగా ఉండాలని ఈ అవగాహన ప్రయోగాత్మకంగా చేశారు. ఇందులో డిచ్పల్లి లోని సెవెంత్ బెటాలియన్, జిల్లా మత్స్యశాఖ గజ ఈతగాళ్లు, 108 అత్యవసర సేవల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు రూ. 95వేల విరాళాలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు విరాళాలు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తాయని జిల్లా విద్యాశాఖ అధికారి పార్షి అశోక్ అన్నారు. తాము చదివిన పాఠశాలలకు పూర్వ విద్యార్థులు, దాతలు తమ వంతు సహాయం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.ఎడపల్లి మండలంలోని అంబం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు దాదాపు రూ. 95,000 విలువైన వస్తువులను విరాళంగా అందించారు.ప్రవాస భారతీయులైన దాతల నుంచి అందిన ఈ వస్తువులను గురువారం డీఈఓ అశోక్ విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో, ప్రవాస భారతీయులైన కే. రాహుల్,జి. అజయ్,ధర్మవీర్, నిఖిల్, రేఖ లయన్స్ క్లబ్ హైదరాబాద్ బృందం విద్యార్థులకు పాఠశాల బ్యాగులను అంద జేశారు. పాఠశాల ఉపాధ్యాయుడు బొడ్డు భరద్వాజ విద్యార్థులకు ఐడి కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు శ్రీనివాస్ కృషిని డీఈఓ అభినందించారు.ఈ విరాళాలు విద్యార్థుల విద్యకు మరింత ప్రోత్సాహం అందిస్తాయని, ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. దాతృత్వ కార్యక్రమం ద్వారా అవసరమైన వస్తువులు అందడం పట్ల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల విద్యాశాఖ అధికారి గాలప్ప,కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సురేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

# ఆలీసాగర్ రిజర్వాయర్‌లో మూడు రోజుల పాటు బోటింగ్ నిలిపివేత...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ఆలీసాగర్ గార్డెన్స్ వద్ద ఉన్న రిజర్వాయర్‌లో బోటింగ్ పాయింట్‌ను మూడు రోజుల పాటు మూసివేస్తున్నట్లు అధికారులు తెలిపారు.భారీ వర్షాల కారణంగా ప్రజల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు.గురువారం నుండి శనివారం వరకు బోటింగ్ సేవలు అందుబాటులో ఉండవని, ఎడపల్లి ఎమ్మార్వో దత్తాత్రి, ఇరిగేషన్ అధికారులు జారీ చేసిన ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. ఎవరూ కూడా రిజర్వాయర్ వద్దకు రావద్దని, అధికారులు చేపల వేటను కూడా నిలిపివేయాలని మత్స్య కారులను ఆదేశించారు. ఈ మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఈ ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.ఈ నిర్ణయాన్ని ప్రజలందరూ గమనించి సహకరించాలని వారు కోరారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
15-08-2025


# 'సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి'

**అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఇటీవల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షపు నీటి నిల్వలు,మలిన వాతావరణం వంటి కారణాల వల్ల డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయన్నారు. పరిసర ప్రాంతాలలో నీటినిల్వ వ్యర్థలను తొలగించాలని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా మురుగునీటి కాలువలు, విద్యుత్ స్తంభాలు, తీగల వంటి ప్రదేశాలలో ప్రమాదకర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. చిన్న పిల్లలు బయటికి వెళ్తున్న సమయంలో తల్లిదండ్రులు వారిని గమనిస్తూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మున్సిపల్ శాఖ, విద్యుత్ శాఖ అధికారులకు కూడా ఎమ్మెల్యే ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదకర ప్రదేశాలలో హెచ్చరికల బోర్డులు, సూచికలు ఏర్పాటు చేయాలని, వాటిపై నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. ప్రజల భద్రత కోసం అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

# కార్పొరేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా విఆర్ఎల ఆర్డర్ ను రద్దు చేయాలి

**బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ దండి వెంకట్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



మున్సిపల్ కార్పొరేషన్ లో ఇంజనీరింగ్ సెక్షన్ లో గార్డెన్స్ విధులు నిర్వహిస్తున్న విఆర్ఎ లను పారిశుధ్యం నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన ఆర్డర్ ను వెంటనే రద్దు చేయాలని బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఇచ్చిన ఆర్డర్ ను వెంటనే రద్దు చేసి గత రెండు సంవత్సరాలుగా ఏవిధంగా నైతే కార్పొరేషన్ లో వివిధ సెక్షన్ల లో 60 మంది వీఆర్ఏ లు విధులు నిర్వహిస్తున్నారో అదేవిధంగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. 2023లో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు రెవెన్యూ డిపార్ట్మెంట్ నుంచి నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ కు బదిలీ చేస్తూ ఆర్డర్ ఇవ్వడంతో విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్స్ వీఆర్ఏ లుగా విధులు నిర్వహించిన మిమ్మల్ని పారిశుధ్యం నిర్వహించాలని చెప్పడం అన్యాయమని అప్పటి జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు కు వినతి పత్రం ఇవ్వడం వల్ల గత మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మకరంద్60 వీఆర్ఏ లను కార్పొరేషన్ లో వివిధ సెక్షన్ల కేటాయించారన్నారు.ఇప్పుడు రెండు సంవత్సరాల తరువాత 14 మహిళలను అందులో వయస్సు, ఆరోగ్యం బాగాలేని వారిని పారిశుధ్యం నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ ఆర్డర్ ఇవ్వడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, 14 మంది మహిళా విఆర్ఏ లు మంజుల, సుమలతా, పద్మ, నర్సు బాయి తదితరులు పాల్గొన్నారు.

# 17న సింగరేణి ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం




కాసిపేటః సింగరేణి సంస్థ ఆద్వర్యంలో సింగరేణి సీఈఆర్ క్లబ్‌లో ఈనెల 17వ తేదిన ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం నిర్వహించనున్నట్లు సింగరేణి యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ విశ్వనాథ మహోర్షి(మాతా రిసెర్చ్ ఇన్సిట్యూట్ ఆఫ్ హయుర్వేద హైద్రాబాద్) ఆద్వర్యంలో ఆయుర్వేద వైద్య శిభిరం సింగరేణి సంస్థ ఆద్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని యాజమాన్యం ప్రకటనలో పేర్కొన్నారు. 17వ తేది ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మందమర్రి లోని సింగరేణి సిఈఆర్ క్లబ్ లో ఉచిత ఆయుర్వేద శిభిరం నిర్వహించడం జరుగుతుందని, వైద్య శిభిరానికి ఇంతకు ముందు హాజరు అయిన వారితో పాటు నూతనంగా వైద్యం కొరకు వచ్చే వారు ఈ అవకాశం ను ఉపయోగించుకోవాలని సంస్థ పేర్కొంది.

# నిందితుడికి ఉరిశిక్ష

**బాలికపై హత్యాచారం కేసులో నల్గొండ కోర్టు**

**సంచలన తీర్పు రూ.లక్ష10వేల జరిమానా**

**బాధిత కుటుంబానికి రూ.10లక్షల పరిహారం**

**2013 ఏప్రిల్ ఘటనపై 12ఏళ్ల తరువాత న్యాయం**



నల్గొండ : బాలికపై అ త్యాచారం, హత్య కేసులో నిందితుడికి ఉరిశిక్ష వి ధిస్తూ తీర్పు నల్గొండ కోర్టు గురువారం సంచలన తీర్పు వెలువరించింది. జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపిన వివరాల ప్రకారం..నల్లగొండ జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2013 ఏప్రిల్ 28న 11 ఏళ్ల బాలికపై మన్యం చె ల్కలోని హైదర్ ఖాన్‌గూడలో మహమ్మద్ ముక్రం అత్యాచారం చేశాడు. అనంతరం చున్నీతో బాలిక కు ఉరి వేసి చంపి మురుగు కాలవలో పడేశాడు. ఈ కేసులో నిందితుడిపై మృతురాలి తండ్రి ఫిర్యా దు మేరకు నల్లగొండ 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో పో క్సోచట్టం 2012లోని సెక్షన్ 6 కింద కేసు నమో దు చేశారు. పూర్తి దర్యాప్తు చేసి అనంతరం కోర్టు లో ఛార్జిషీట్ దాఖలు చేయగా, గురువారం అడిషనల్ జడ్జి కమ్ ఎస్‌సి, ఎస్‌టి కోర్టు అత్యాచారం పోక్సో కేసులో నిందితునికి దోషిగా నిర్ధారించి, తీర్పులో భాగంగా మర్డర్ కేసులో మరణశిక్ష (డబుల్ డెత్ పెనాల్టీ ) రూ.1,10,000 జరిమానా విధించింది. అంతేకాకుండా బాధిత కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం ప్రకటించింది. ఈ సం దర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ.. ఇలాంటి పో క్సో కేసులలో ప్రభుత్వమే పరిహారం చెల్లిస్తుందని తెలిపారు. ఈ కేసులో సరైన సాక్ష్యాధారాలు సేకరించి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసి, నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ విజ య కుమార్ (డిఎస్‌పి), ప్రాసెక్యూషన్‌కు సహకరించిన నల్గొండ డిఎస్‌పి శివరాం రెడ్డి, 1 టౌన్ పిఎస్, సిఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ గుత్తా వెంకట్ రె డ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కందుగుల శ్రీవాణి, దా మోదరం శ్రీవాణి, వేముల రంజిత్ కుమార్ సిడిఓ వెంకటేశ్వర్లు, రాంబాబు లైజన్ అధికారులు, నరేందర్, మల్లికార్జున్ ను ఎస్పి తన పో లీసు కార్యాలయంలో అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా నిందితుని కి మరణ శిక్ష పడే విధంగా కృషి చేసి న పోలీసు అధికారులకు, పబ్లిక్ ప్రాసెక్యూటర్లకు మృతురాలి కు టుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేస్తూ పోలీసు వ్యవస్థ న్యాయ వ్యవస్థపై పూర్తి నమ్మకం, విశ్వా సం ఈ తీర్పుతో కలిగిందని హర్షం వ్యక్తం చేశా రు. తప్పు చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదని అ న్నారు. ఎలాంటి కేసులో అయినా సాక్షులను భయపెట్టడం గాని, తప్పుదోవ పట్టించడం గాని, రా జీ పడాలని ఎవరైనా ఒత్తిడి చేస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని హితవు పలికారు. అలాంటి వారిపై చర్యలు తప్పవని ఎస్పి హెచ్చరించారు.

# మరో మూడు రోజులు భారీ వర్ష సూచన

**ఐదు జిల్లాలు అతలాకుతలం**

**భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న వాగులు**

**పలుచోట్ల కొట్టుకు పోయిన రహదారులు**

**జనజీవనానికి ఆటంకం**

**మంజీరాకు వరద ఉధృతి**

**హైదరాబాద్ జంట జలాశయాలకు పోటెత్తిన వరద**

**హిమాయత్‌సాగర్ గేట్లు ఎత్తివేత సురక్షిత ప్రాంతాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలు**

**అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు**

**అన్ని విభాగాలకు సెలవులు రద్దు చేసిన ప్రభుత్వం**



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

గ్రేటర్ పరిధిలో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో హైదరాబాద్ నగర శివారులోని జంట జలాశయాలకు వరద ఉధృతి విపరీతంగా పెరిగింది. ము ఖ్యంగా గ్రేటర్ నగర వాసుల దాహార్తినితీర్చే ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలు నిండకుండలా మారాయి. ఈ జంట జలాశయాల ఎగువ ప్రాంతాలైన వికారాబాద్, చేవెళ్ల, తాండూరు, పరిగి, శంకర్ పల్లి, అనంతగిరి హి ల్స్ తదితర ప్రాంతాల్లో వాగులు, వంకలు పొం గి ప్రవహిస్తున్నాయి. దీంతో హిమాయత్ సాగర్ లోకి సుమా రు 20 వేల క్యూసెక్కుల వరద నీరు ఇన్ ఫ్లోగా చేరుతుంది. రిజర్వాయర్ నీటి మట్టం పూర్తి స్థాయికి చేరటంతో అధికారులు గురువా రం ఉ.10 గంటలకు నాలుగు గేట్లు, ఆ తర్వాతి గంటకు మరో రెండు ఆ తర్వాత మరో గేటు ఇలా మొత్తం 8 గేట్లు మూడు అడుగుల మేరకు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 8 గేట్లను ఎత్తి 12,050 క్యూసెక్కుల నీటిని దిగువనున్న మూసీ నదిలోకి విడుదల చేస్తున్నారు.

**సురక్షిత ప్రాంతాలకు..**

హిమాయత్ సాగర్‌కు చాలా సమీపంలోనున్న బండ్లగూడ జాగీర్‌లోని లోతట్టు ప్రాంతాల ఇళ్లలోకి వరదనీరు రావటంతో అక్కడి స్థానికులను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నా రు. బండ్లగూడ జాగీర్, రాజేంద్రనగర్, అత్తాపూర్, పురానాపూల్, నయాపూల్, చాదర్ ఘాట్ ప్రాంతాల్లో మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తుం ది. జియాగూడపురానాపూల్ రహదారిని మూ సివేయడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. మూసారాంబాగ్ బ్రిడ్జిపై నుంచి వరద నీరు ప్రవహిస్తుండగా.. పోలీసులు వాహన రాకపోకలను నిలిపేశారు. మూసీ పరివాహాక ప్రదేశాల్లో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన రెవెన్యూ అధికారులు ఎప్పటికపుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. అవసరమైన చోట లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు, సురక్షిత ప్రాంతాలకు తరలించటంలో అదికారలు నిమగ్నమయ్యారు. రాజేంద్రనగర్ లో చేపలు పట్టేందుకు మూసీనదిలోకి వెళ్లిన ఓ వ్యక్తి నీటిలో చిక్కుకోగా, అధికారులు రక్షించారు. ఉ.9 గంటల ప్రాంతంలో హిమాయత్ సాగర్ రిజర్వాయర్ 9 గేట్లను నాలుగు ఫీటు మేర ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేయగా, మధ్యాహ్నం తర్వాత ఇన్ ఫ్లో 1000 క్యూసెక్కులకు తగ్గింది. ప్రస్తుతం హిమాయత్ సాగర్ కు 19000 క్యూసెక్కుల ఇన్ ఫ్లో రాగా, 12046 క్యూసెక్కుల అవుట్ ఫ్లోగా వరదనీరు చేరుతుంది. మరోవైపు ఉస్మాన్ సాగర్ (గండిపేట్) రిజర్వాయర్ కు 2800 క్యూసెక్కుల వదర నీరు వస్తున్నట్లు జలమండలి అధికారులు తెలిపారు. రిజర్వాయర్ మొత్తం సామర్థ్యం 3.9 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 2.919 టీఎంసీలుగా ఉంది. జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 1790 అడుగులు కాగా.. ప్రస్తుతం 1785.50 అడుగులకు నీటి మట్టం చేరినట్లు కూడా తెలిపారు.

# సిందూర్ హీరోలకు శాల్యూట్

**36మంది వాయుసేన అధికారులకు**

**పతకాలు తొమ్మండుగురికి వీర్ చక్ర**

**పురస్కారం ఒకరికి శౌర్య చక్ర. 26మందికి విశిష్ట సేవా అవార్డులు**

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న 36 మంది గగనతల యుద్ధ వీరులకు అత్యుత్తమ శౌర్యపతాకాలు ప్రకటించారు. దేశ స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో వీరికి శౌర్య పతాకాలను ఎర్రకోట వద్ద జరిగే కార్యక్రమంలో ప్రదానం చేస్తారు. ఈ మేరకు గురువారం రాత్రి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తరపున అధికారిక ప్రకటన వెలువడింది. వీర్‌చక్ర పతకాలు పొందే తొమ్మండుగురులో యుద్ధ విమానాల పైలట్లు కూ డా ఉన్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ జరిగింది. ఈ సైనిక కార్యాచరణలో మన వాయుసేన కీలకపాత్ర పోషించింది. పాకిస్థాన్ మారుమూల ప్రాంతాలు మురిద్కే, బహావల్‌పూర్‌ల్లో ఉన్న ఉగ్రశిబిరాలను నేలమట్టంచేసి, అపారనష్టం కల్గించి మన యుద్ధ విమానాలు సు రక్షితంగా తిరిగి వచ్చిన పందర్భంలో తమ శక్తియుక్తులను ప్రదర్శించిన యుద్ధ వీరులను ఇప్పు డు జాతి సత్కరిస్తోంది. వీర్ చక్ర మన దేశ శౌర్య పతకాలలో మూడో అత్యున్నత స్థాయి పతకంగా ఉంది. వాయుసేనకు చెందిన తొమ్మండుగురు ఈ శౌర్య పతకాలు పొందుతారు. వాయుసేనకు చెందిన తొమ్మండుగురికి వీర్‌చక్ర, ఒక్కరికి శౌర్య చక్ర, 26 మంది వాయుసేన విశిష్ట పతకాలు ప్రకటించారు. వీర్ చక్ర అవార్డుల విజేతలు వీరే: గ్రూప్ క్యాప్టెన్ ఆర్ఎస్ సిదూ మనీష్ అరోరా, అనిమేష్ పత్ని, కుమార్ కర్లా, వింగ్ కమాండర్ జాయ్ చంద్ర, స్కాడ్రన్ లీడర్స్ సార్థక్ కుమార్, సిద్ధాంత్ సింగ్, రిజ్వాన్ మాలిక్, ఫ్లైయిట్ లెఫ్టినెంట్ ఎఎస్ ఠాకూర్ ఉన్నారు.



# నేడే ట్రంప్, పుతిన్ భేటీ



బెర్లిన్ : ఉక్రెయిన్ రష్యా యుద్ధాన్ని ఆపేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా అలస్కాలో శుక్రవారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ చర్చలు జరపనున్నసంగతి తెలిసిందే. అయితే ఈ భేటీ ముగిసిన తరువాత ఉక్రెయిన్‌తో పుతిన్ యుద్ధాన్ని ఆపడానికి పుతిన్ అంగీకరించకపోతే తీవ్ర పరిణామాలుంటాయని ట్రంప్ హెచ్చరించారు. ఈ ఏడాది కెన్నడీ సెంటర్ గౌరవ పురస్కారాల ప్రదాన కార్యక్రమాన్ని ప్రకటించిన తరువాత ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ పై విధంగా వ్యాఖ్యానించారు. ఆ తీవ్ర పరిణామాలు ఎలా ఉంటాయో ఆయన వివరించలేదు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతోపాటు ఇతర ఐరోపా నేతలతో వర్చువల్ సమావేశం తరువాత మీడియాతో ట్రంప్ మాట్లాడారు. పుతిన్‌తో సమావేశం సవ్యంగా సాగుతుందని భావిస్తున్నానని, ఒకవేళ విఫలమైతే రష్యాపై రెండో దఫా ఆంక్షలు కూడా విధిస్తుందని హెచ్చరించారు. ఉక్రెయిన్ తరఫునా భూభాగం విషయంలోనే చర్చలుంటాయని స్పష్టం చేశారు. ఈ విషయంలో ట్రంప్ చాలా స్పష్టంగా ఉన్నారని, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మె క్రాన్ తెలిపారు. భవిష్యత్తులో త్రైపాక్షిక సమావే శం (ట్రంప్, పుతిన్, జెలెన్‌స్కీ) జరగాలని ట్రంప్ కోరుకుంటున్నారని తెలిపారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మాట్లాడుతూ తమ దేశంలో శాంతిస్థాపన అంశంపై ప్రపంచ నేతలు ఏకతాటిపై ఉన్నారన్నారు. పుతిన్ బుకాయింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అలాస్కా చర్చలు విఫలమైతే, రష్యా నుంచి చమురు ఇతర ఆయుధాలు కొనుగోలు చేస్తున్న భారతదేశంపై మరిన్ని సుంకాలు, ఆంక్షలు విధించగలమని అమెరికా ప్రకటించింది. ట్రం ప్ అడ్మినిస్ట్రేషన్ భారతదేశంపై మరో విడత సుం కాలు విధించవచ్చునని, అయితే అది ట్రంప్ – పుతిన్ మధ్య జరిగే సమావేశం ఫలితాన్ని బట్టి ఉంటుందని అమెరికా ట్రెజరీ శాఖ మంత్రి హెచ్చ రించారు. బుధవారం ట్రెజరీ మంత్రి స్కాట్ బె సెంట్ ఓ టీవికి ఇచ్చిన ఇంటర్ వ్యూలో అలాస్కా లో శుక్రవారం నుంచి జరిగే చర్చల్లో సానుకూల ఫలితాలు రాని పక్షంలో అమెరికా మరో మారు పలుదేశాలపై ఆంక్షలు విధించే అవకాశం ఉందని ప్రకటించారు. రష్యన్ చమురు కొనుగోలు చేస్తున్నందువల్లే భారతదేశంపై యుఎస్ ద్వితీయ సుం కాలను విధించిందని, చర్చలు సజావుగా సాగని పక్షంలో ఆంక్షలు, ద్వితీయ సుంకాలు పెరిగే అవకాశం ఉందని బెసెంట్ బ్లూమ్ బెర్గ్ అన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999